


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 74, పేజీలు - 08

సోమవారం, ఆగష్టు 17, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## ఓట్ల చోరీపై ఎన్నికల సంఘం వర్సెస్ రాహుల్ గాంధీ

### నేడే ఈసీ ప్రెస్ కాన్ఫరెన్స్




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం (ఈసీ), భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎన్నికల్లో "వోట్ల చోరీ"కి పాల్పడ్డారని ఆరోపిస్తూ "వోటర్ అధికార్ యాత్ర"ను ప్రారంభించనున్నారు. నేటి నుంచి బీహార్‌లో ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా స్వచ్ఛమైన ఓటరు జాబితాలను నిర్ధారించడం, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం లక్ష్యంగా ఈ యాత్ర ఉంటుందని కాంగ్రెస్ ప్రకటించింది. ఈసీ డిజిటల్ డేటాను అందించకుండా, లక్షల కాగితాల రూపంలో భౌతిక డేటాను మాత్రమే ఇస్తుందని, దీని వల్ల వారి "చోరీ" బయటపడకుండా ఉంటుందని ఆయన ఆరోపిస్తున్నారు. ఈసీ గత 10-15 సంవత్సరాల ఎలక్ట్రానిక్ ఓటరు డేటా, సీసీటీవీ ఫుటేజీని అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లతో రాహుల్ గాంధీ ఆగస్టు 17, 2025న బీహార్‌లో "వోటర్ అధికార్ యాత్ర"ను ప్రారంభించనున్నారు. బీహార్‌లో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

2లో..

## భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తత అవసరం

### అధికారులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



- పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచన
- జలాశయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రానికి హెవీ రెయిన్ అలర్ట్ ఇచ్చింది వాతావరణ శాఖ. తెలంగాణలో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు నిర్మల్, ఆదిలాబాద్, కొమురంభీం, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. కరీంనగర్, హనుమకొండ, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే గంటకు 40-50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ఆదేశించింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

#### మరింత అప్రమత్తంగా ఉండండి

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

#### కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలి

నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు

2లో..

## ఉప రాష్ట్రపతిగా మరోసారి వెంకయ్యనాయుడు

### సమీకరణాలు కలసి వస్తున్నాయా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని మరోసారి ఉపరాష్ట్రపతి పదవి వరించే అవకాశాలు ఉన్నాయని ఢిల్లీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో వెంకయ్యను నియమించాలని బీజేపీ భావిస్తోందని అంటున్నారు. ఈ మేరకు ఎన్డీఏ పక్షాలతో చర్చించినట్టు సమాచారం అందుకోంది. ఈ విషయంపై వెంకయ్య అభిప్రాయం కూడా తీసుకున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

#### రాజ్యసభను నిర్వహించడంలో వెంకయ్య సమర్థత

మొన్నటి వరకు ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్య కారణాలతో అకస్మాత్తుగా రాజీనామా చేశారు. ఈ రాజీనామాతో ఖాళీ పోస్టులో ఎవర్ని నియమించాలనే చర్చ తీవ్రంగా

2లో..

## క్యాడర్‌కు మంచి కిక్కు ఇస్తున్న చినబాబు

### - తొక్కి నారా తీస్తున్నాడుగా



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీని మూడు రకాలుగా చూడాలి. ఒకటి ఎన్టీ రామారావు హయాంలో పార్టీ ఆవిర్భావం నుంచి 1995 వరకూ ఎన్టీఆర్ మాట వేదంగా ఉండేది. పార్టీ క్యాడర్ కు ఆయన మాటలు పూర్తి స్థాయిలో మత్తు నిచ్చేవి. ఆయన డైలాగులతో,

2లో..

## దూకుడు పెంచుతున్న రాజగోపాల్ రెడ్డి

### - కాంగ్రెస్ పెద్దలు ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నారు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిత్య అసంతృప్తివాదిగా మారారు. రోజూ ఆయన ధిక్కర ప్రకటనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. తనకు పదవి రాకపోవడానికి సీఎంనే కారణమని అంటున్నారు. తాజాగా నిధులు కూడా ఇవ్వడం లేదని పదవులు, నిధులు అన్నీ మీకేనా అని కూడా ప్రశ్నించారు. రాజగోపాల్ రెడ్డి రానురాను తన అసంతృప్తి డోసుని పెంచుకుంటూ పోతున్నారు. కానీ ఆయనను ఆపేందుకు ఎవరూ ప్రయత్నించకపోవడం కాంగ్రెస్ పార్టీలోనే చర్చనీయాంశమవుతోంది.

#### క్రమశిక్షణా కమిటీ పరిశీలిస్తుందన్న పీసీసీ చీఫ్

రాజగోపాల్ రెడ్డి ఇష్యూని ఇంకా కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ ఇంకా పరిగణనలోకి తీసుకోలేదు. ఆయనకు నోటీసులు ఇవ్వడం కానీ.. హెచ్చరికలు జారీ చేయడం

2లో..

## కాళేశ్వరం సరే.. పోలవరం మాటేంటి.?

- మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అన్నారని కేటీఆర్ మండిపాటు
- పోలవరం కాఫర్ డ్యాం రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏ మౌనంగా ఉందని విమర్శ
- ఇది కేసీఆర్ పై బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతింటే 'కూలేశ్వరం' అంటూ విమర్శలు గుప్పించిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు, ఇప్పుడు రెండోసారి కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయిన పోలవరం ప్రాజెక్టును 'కూలవరం' అని నిందించే ధైర్యం ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ వద్ద చిన్న సమస్య తలెత్తగానే, 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను రంగంలోకి దించి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కానీ, సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ ప్రాజెక్టయిన పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 అడుగుల

2లో..

## సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్

### - చంద్రబాబు ప్రజలను మోసం చేశారని షర్మిల ఆరోపణ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు 'సూపర్ ఫ్లాప్' అయ్యాయని, ఇది ప్రజలను ఘరానా మోసం చేయడమేనని ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. "సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యింది సీఎం చంద్రబాబు

2లో..

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తా

- కృష్ణ భగవానుడి ఆశీస్సుల కారణంగానే ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నానన్న సీఎం
- ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం
- ఎవరినీ శత్రువుగా చూసే ఉద్దేశం లేదన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణను ప్రపంచస్థాయిలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తన జీవిత లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తనకు వచ్చిన అవకాశాన్ని దైవ ఆశీర్వాదంగా భావిస్తానని ఆయన చెప్పారు. టీజీ జెన్కో ఆడిటోరియంలో హసిత బాష్పాలు అనే కావ్య సంపుటిని ఆవిష్కరించిన కార్యక్రమంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఈ పుస్తకాన్ని రచించిన శ్రీరామ్ , కవి అందెశ్రీని అభినందించారు.

#### సేవే తన లక్ష్యం, ప్రజా సంక్షేమమే ప్రధానం..

ఒక సామాన్య రైతు కుటుంబం నుండి

2లో..

## సరోగసి అక్రమాల సృష్టికర్త నేనే

- సృష్టి ఫెర్టిలిటీ కేసులో నేరం ఒప్పుకున్న డాక్టర్ నమ్రత
- సరోగసీ పేరుతో భారీ మోసానికి పాల్పడినట్లు అంగీకారం
- గర్భిణులకు డబ్బు ఆశచూపి శిశువుల కొనుగోలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత తాను తప్పు చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించారు. డాక్టర్ నమ్రత అసలు పేరు అట్లూరి నీరజ అని ఆమె ఇచ్చిన కన్ఫెషన్ రిపోర్టులో

2లో..

## నాగార్జునసాగర్‌కు జలకళ

### భారీగా తరలివస్తున్న పర్యాటకులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వరుస సెలవులు రావడంతో నాగార్జున సాగర్ వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో జలాశయం నిండుకుండలా మారింది. అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో, ఆ జలసౌందర్యాన్ని కళ్లారా చూసేందుకు సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్న దృశ్యాలను తమ కెమెరాలలో బంధిస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద

2లో..

# ఓట్ల చోరీపై ఎన్నికల సంఘం వర్సెస్ రాహుల్ గాంధీ

జరుగుతోంది. 65 లక్షల ఓట్లను తొలగించారు. దీన్ని రాహుల్ "సంస్థాగత చోరీ"గా ఆరోపిస్తున్నారు. ఈ యాత్ర భారత్ జోడో న్యాయ్ యాత్ర కు కొనసాగింపుగా భావిస్తున్నారు. రాహుల్ గాంధీ మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో కూడా ఇలాంటి వోట్ల చోరీ జరిగినట్లు ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ఒక రోడ్‌షోలో వేలాది మంది పాల్గొన్నప్పటికీ, ఓటింగ్ బూత్‌లలో ఓట్లు లేనట్లు గుర్తించారని, ఇది అసాధ్యమని ఆయన చెబుతున్నారు. 2023లో భారత్ జోడో యాత్ర సమయంలో బీజేపీపై తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కేవలం 65 సీట్లు మాత్రమే పొందిందని ఆయన ఆరోపించారు. ఈ పాదయాత్ర ద్వారా ఓట్ల చోరీని ప్రత్యక్షంగా నిరూపించాలని రాహుల్ అనుకుంటున్నారు. రాహుల్ గాంధీ ఆరోపణల కారణంగా ఎన్నికల సంఘం ఆగస్టు 17, 2025న ఒక ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఈసీ ఈ సమావేశంలో రాహుల్ గాంధీ ఆరోపణలకు స్పందించే అవకాశం ఉంది, ముఖ్యంగా కర్ణాటకలోని మహదేవపుర సెగ్మెంట్‌లో 1,00,250 నకిలీ ఓట్లు ఉన్నాయన్న ఆరోపణలు, బీహార్‌లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలక్టోరల్ రోల్స్‌పై కూడా వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తత అవసరం

పూర్తిగా నిషేధించాలని పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

### వైద్యారోగ్యశాఖ మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలి

వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# ఉప రాష్ట్రపతిగా మరోసారి(వెంకయ్యనాయుడు

సాగుతోంది. వచ్చే ఏడాది రెండు మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ నియామకం జరగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ బీజేపీ మాత్రం అనూహ్యంగా వెంకయ్య పేరును తెరపైకి తీసుకొచ్చినట్లుగా తెలుస్తోంది. వెంకయ్యనాయుడుకు రాజ్యాంగంపట్ల, రాజ్యసభ నిర్వహణ పట్ల పట్టు ఉంది. ఆయన ఉపరాష్ట్రపతిగా ఉన్న ఐదు సంవత్సరాల కోసం భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సమస్యలు రాలేదు. అదే సమయంలో.. ఆయన పనితీరు అందరి ప్రశంసలు అందుకుంది. బీజేపీ వెంకయ్య పేరును పరిశీలించడానికి ఇది కూడా ఓ కారణం అన్న ప్రచారం జరుగుతోంది.

### బీజేపీలో అంతర్గత పరిణామాలూ కలసి వస్తున్న పరిస్థితి

కుల సమీకరణాలు, ఆర్ఎస్ఎస్‌తో విభేదాలు, మోదీ రిటైర్మెంట్‌పై విమర్శలు వస్తున్న వేళ అన్నింటికీ చెక్ పెట్టేలా ఈసారి ఉపరాష్ట్రపతి ఎన్నిక నిర్వహించాలని భావిస్తోంది బీజేపీ. అందులో భాగంగానే వెంకయ్య పేరు ప్రముఖంగా వినిపిస్తోందని అంటున్నారు. మరికొందరు రేసులో ఉన్నప్పటికీ వెంకయ్య అయితే ఏకగ్రీవం అయ్యేందుకు ఛాన్స్ ఉందని అంటున్నారు. ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థిని నిలబెట్టాలా లేదా అన్నది ఇంకా ఇండీ కూటమి డిసైడ్ చేయలేదు. బీజేపీ వివాదాస్పద అభ్యర్థిని ప్రకటిస్తే.. బరిలో ఉండేందుకు కాంగ్రెస్ కూటమి రెడీ అయ్యే అవకాశం ఉంది. వెంకయ్యనాయుడు పేరు ప్రతిపాదిస్తే పోటీ చేయకుండా వెనక్కి తగ్గే అవకాశం ఉంది.

### ప్రాంతీయ సమానత్వం కూడా వెంకయ్యకు ప్లస్ పాయింట్

కేంద్రంలో ఇప్పుడు కీలకమైన పదవుల్లో ఉన్న వారంతా వివిధ వర్గాలకు, వివిధ ప్రాంతాలకు రిప్రజెంట్ చేస్తున్నారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఎస్టీ కేటగిరికి చెందిన నేత అయితే... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ వర్గానికి చెందిన వ్యక్తి. ఇలా రాజకీయాలను ప్రభావితం చేసే వర్గాలకు చెందిన వారంతా కీలకమైన పదవుల్లో ఉన్నారు. ఇప్పుడు ఓసీ వర్గానికి చెందిన వెంకయ్యను ఉపరాష్ట్రపతిగా నియమిస్తే ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో దక్షిణాదికి ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా ఉన్నత పదవుల్లో ఉత్తరాది వారు మాత్రమే ఉంటే వివక్ష చూపిస్తున్నారన్న విమర్శలు వస్తాయి. అందుకే వెంకయ్య పేరు సీరియస్ గా పరిశీలిస్తున్నారని అంటున్నారు.

# క్యాడర్‌కు మంచి కిక్కు ఇస్తున్న చినబాబు

హావభావాలతోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి పార్టీ పెట్టి ఎనిమిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన చరిత్రను గడించారు. అయితే తర్వాత ఆయన శకం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995 నుంచి వచ్చారు. చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించేవారు. అధికారంలో ఉన్నప్పుడు క్యాడర్ మనసులో ఉన్నది గుర్తించలేకపోయేవారని, అధికారంలో లేనప్పుడు మాత్రం ఆయనకు కార్యకర్తలు గుర్తుకు వచ్చేవారని ఇప్పటికీ పార్టీలో నేతలు అంటుంటారు.

### చంద్రబాబు సాఫ్ట్ కార్నర్..

1995 నుంచి 2024 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేతగా ఆయన నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు నాయుడు స్వయం శక్తితో ఎదిగిన నేత. తన వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ఇప్పటి వరకూ లాక్కుని వచ్చారంటే ఆయన శ్రమ ఫలితమే. నందమూరి వారసులకు పార్టీ చిక్కి ఉంటే ఏమయి పోయి ఉండేదో తెలియదు కానీ, చంద్రబాబు చేతిలో పార్టీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లిందని అనేవారు ఇప్పటికీ సీనియర్ నేతలున్నారు. ప్రతి ఎన్నికకు తన వ్యూహాన్ని మారుస్తూ.. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత చంద్రబాబు నాయుడు అని వేరే చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆయన సాఫ్ట్ కార్నర్ సీనియర్ నేతలకు నచ్చుతుందేమో కానీ యువనేతలకు, క్యాడర్ కు నచ్చదు.

### రెడ్ బుక్ నుంచి పులివెందుల వరకూ..

ఇక పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం పార్టీలో, ప్రభుత్వంలో లోకేశ్ మాట చెల్లుబాటు అవుతుంది. యువగళం పాదయాత్రతో కార్యకర్తల మనోభావాలను తెలుసుకున్న చినబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా రెడ్ బుక్ నుంచి నిన్న మొన్నటి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక వరకూ లోకేశ్ ఆదేశాలే పార్టీకి హైప్ తెచ్చాయని చెప్పాలి. గత ప్రభుత్వంలో తాము అనుభవించిన ఆవేదనను చినబాబు తీర్చేస్తున్నారని క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు తమపై చెలరేగిన నేతలను అరెస్ట్ చేయించడంలో చినబాబు ఆదేశాల వల్లనే జరిగిందని బలంగా క్యాడర్ నమ్ముతుంది.

### తగిన రీతిలో బదులివ్వడం..

అందుకు తగ్గట్లుగానే లోకేశ్ కూడా ఎక్కడకు వెళ్లినా క్యాడర్ తో మమేకమవుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు అన్యాయం చేసిన వారిని వదలడం లేదు. వారు అధికారులు కావచ్చు. ప్రజాప్రతినిధులు కావచ్చు. కత్తికి కత్తి.. కేసుకు కేసు అన్న రీతిలో ఆయన బదులివ్వడం పసుపు పార్టీ క్యాడర్ లో మంచి హుషారును ఇస్తుంది. అంతేకాదు ఫుల్లు కిక్కుకూడా ఇస్తుంది. అందుకే చినబాబు లోకేశ్ క్యాడర్ గురించి చేసే ఏ ఆలోచనలోనూ వెనుకంజ వేయడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా బిజీగా గడుపుతున్నప్పటికీ పార్టీ బాగోగులను, క్యాడర్ సంక్షేమాన్ని మాత్రం లోకేశ్ పట్టించుకుంటున్నారని సోషల్ మీడియాలో కూడా పెద్దయెత్తున ఆయనను ప్రశంసిస్తూ పోస్టింగ్ లు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నారా లోకేశ్ ప్రత్యర్థులను తొక్కి నార తీస్తున్నాడన్న సంతోషం మాత్రం తెలుగు తమ్ముళ్లలో ఉంది.

# నాగార్జునసాగర్‌కు జలకళ

ప్రవాహం అధికంగా ఉండటంతో, ప్రాజెక్టు అధికారులు శనివారం నాడు జలాశయానికి చెందిన 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తారు. దీని ద్వారా స్పిల్‌వే నుంచి సుమారు 1.40 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. గేట్ల నుంచి ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణా జలాలు కనువిందు చేశాయి. పర్యాటకులు ఒకేసారి పెద్ద సంఖ్యలో వాహనాల్లో రావడంతో నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనాలు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# దూకుడు పెంచుతున్న రాజగోపాల్ రెడ్డి

వంటి చర్యలు తీసుకోలేదు. మల్లు రవి నేతృత్వంలో క్రమశిక్షణా కమిటీ ఇటీవల ఓ సారి సమావేశం అయింది. కానీ అప్పుడు పూర్తిగా కొండా మురళీ అంశంపైనే చర్చించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై ఎలాంటి ఫిర్యాదులు లేవని మల్లు రవి తెలిపారు. ఆ తర్వాత రాజగోపాల్ రెడ్డి మరింతగా విమర్శల ధాటి ప్రారంభించారు. ఆయనపై ఏ చర్యలు ఉండవా అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఎదురవుతోంది. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ వ్యవహారాన్ని క్రమశిక్షణా కమిటీ పరిశీలించాలని ఆదేశించామని ఆయన చెప్పుకొచ్చారు. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో ఆ మాటలు అన్నారో తెలుసుకుంటామన్నారు.

### రాజగోపాల్ రెడ్డి ఉద్దేశం పీసీసీ చీఫ్‌గా తెలియదా.?

రాజగోపాల్ రెడ్డి ఉద్దేశం ఏమిటో టీపీసీసీ చీఫ్ కు తెలియకుండా ఉండదు. తనకు మంత్రి పదవి రాకుండా రేవంత్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. కానీ ఆయనపై చర్యల విషయంలో సీరియస్ గా తీసుకోలేకపోతున్నారు. ఆయన ఎమ్మెల్యే కావడం మాత్రమే కాదు ఆయన సోదరుడు మంత్రిగా ఉన్నారు. అయితే ఆయన సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నా ఆయన సోదరుడు వెంకటరెడ్డి కూడా ఆపలేకపోతున్నారు. ఆయన మద్దతు రేవంత్ కే ప్రకటించారు. పదవులు రేవంత్ ఇవ్వరని హైకమాండ్ ఇస్తే అడ్డం పడరని అంటున్నారు.

### మీనాక్షి నటరాజన్ కూడా సైలెంట్

కర్ణాటకలో ఓ మంత్రి రాహుల్ గాంధీ చేసిన ఓట్ల చోరీ ఆరోపణలకు వ్యతిరేకంగా మాట్లాడారని గంటల్లోనే ఆయనను పదవి నుంచి తప్పించారు. కానీ రాష్ట్రస్థాయిలో ఓ ముఖ్యమంత్రిపై ఎమ్మెల్యే బహిరంగంగా విమర్శలు చేస్తున్నా హైకమాండ్ ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. కానీ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ క్రమశిక్షణ విషయంలో కఠినంగా ఉంటారని చెబుతూంటారు. ఆమె కూడా రాజగోపాల్రెడ్డికి హెచ్చరికలు జారీ చేయకపోవడం చర్చనీయాంశమవుతోంది. ఆయనపై చర్యలు తీసుకోకుండా వదిలేస్తే రోజు రోజుకు డోస్ పెంచుకుంటూ పోతారని అది పార్టీకే నష్టం కలిగిస్తుందని క్యాడర్ అంటున్నారు. రాజగోపాల్ రెడ్డిని సైలెంట్ చేయడానికి హైకమాండ్ ఏం చేస్తుందో చూడాల్సి ఉంది.

# సరోగసి అక్రమాల సృష్టికర్త నేనే

సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల విచారణలో తాను చేసే నేరాలను సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నమ్రత ఒప్పుకుంది. సరోగసి పేరిట సంతానం కలగని వందల మంది దంపతులను మోసం చేసినట్లు ఆమె అంగీకరించారు. బాధిత దంపతుల వద్ద నుంచి గరిష్టంగా రూ.30 లక్షల వరకు వసూలు చేసినట్లు విచారణలో అంగీకరించింది. పక్కా ప్రణాళికతో నిర్వహించిన ఈ దందాలో ఫెర్టిలిటీ సేవల పేరిట అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లు వెల్లడైంది. డాక్టర్ అసలు పేరు అట్లూరి నీరజ అయినా, ఆమె "డాక్టర్ నమ్రత" అనే నకిలీ పేరుతో ఇన్నేళ్లపాటు ఫర్టిలిటీ సెంటర్ కార్యకలాపాలు చూసినట్లు తేలింది.

### బ్యాచ్ మేట్స్‌తో కలిసి సరోగసి దందా

విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో మెడిసిన్ చదివిన ఆమె, 1988 బ్యాచ్ మేట్స్‌తో కలిసి సరోగసి దందా చేసినట్లు విచారణలో తేలింది. 2007లో సికింద్రాబాద్‌లో ఫెర్టిలిటీ సెంటర్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సంతానం కలగని దంపతుల వద్ద నుండి సరోగసి పేరుతో రూ.20–30 లక్షలు వసూలు చేశారు. గర్భిణీ అయిన మహిళలకు డబ్బు ఆశ చూపించి, ప్రలోభపెట్టి ప్రసవం తర్వాత వారి నుంచి పిల్లలను కొనుగోలు చేశారు. అబార్షన్ చేసుకోవాలనుకున్న మహిళలకు సైతం డబ్బు ఆశ చూపించి డెలివరీ తరువాత నగదు ఇచ్చి చిన్నారులను కొనుగోలు చేసినట్లు విచారణలో గుర్తించారు.ఆ పిల్లల కొనుగోలులో సంజయ్, సంతోషీ అనే వ్యక్తులు కీలక పాత్ర పోషించారని డాక్టర్ నమ్రత వెల్లడించారు. తన రెండో కుమారుడు ఈ వ్యవహారంలో లీగల్‌గా సహాయం చేశాడని ఆమె చెప్పింది. మొదట విశాఖపట్నంలో ఓ ఆసుపత్రి ప్రారంభించి, దంపతుల నుండి భారీగా డబ్బులు వసూలు చేశారు. తరువాత సికింద్రాబాద్, పలుచోట్ల బ్రాంచులు ఓపెన్ చేసి ఫర్టిలిటీ సెంటర్ పేరిట సంతానం లేని దంపతులను మోసం చేస్తూ వచ్చారు.

### కేసు దర్యాప్తు చేస్తున్న సిట్

ఈ కేసును ఇప్పటికే నార్త్ జోన్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ కేసులో 25 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే, డాక్టర్ నమ్రత అలియాస్ అట్లూరి నీరజపై ఇప్పటికే 15కి పైగా కేసులు నమోదు అయ్యాయి. రాజస్థాన్ దంపతులకు సైతం ఇదే విధంగా సరోగసీ చేశామని, వారికి పుట్టిన సంతానంగా ఇచ్చిన చిన్నారిపై అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్టులు చేపించగా డాక్టర్ నమ్రత, సృష్టి ఫర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో చేసిన అక్రమాలు, మోసాలపై సైతం పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతోంది.

### ఇటీవల అరెస్టైన సమయంలో డాక్టర్ నమ్రత మీడియాతో ఏమన్నారు..

"రాజస్థాన్‌కు చెందిన సోనియా, గోవింద్ సింగ్ నాపై తప్పుడు కేసులు పెట్టారు. ఈ దంపతులు ఒక శిశువును దత్తతగా తీసుకోవాలనుకుంటున్నట్టు చెప్పారు. వారి అభ్యర్థన మేరకు మేం శిశువును దత్తత కోసం సిద్ధం చేశాం. అయితే, వారి మధ్య వ్యక్తిగత విభేదాలు రావడంతో, దత్తత వ్యవహారాన్ని పక్కన పెట్టి నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కేసులు పెట్టారు.

ఫెర్టిలిటీ చికిత్స కోసం వచ్చే దంపతులను సరోగసీ వైపు మళ్లించి, లక్షల రూపాయలు వసూలు చేస్తున్నానన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవే. నేను ఎప్పుడూ శిశువులను అమ్మకం చేయలేదు. కోవిడ్ సమయంలో కూడా ఈ దంపతుల వల్ల నాకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడు మళ్లీ సరోగసీ పేరుతో దత్తత విషయం చెప్పకుండా నాపై తప్పుడు కేసులు వేస్తున్నారు" అంటూ ఆమె మీడియాతో అన్నారు.

# కాళేశ్వరం సరే.. పోలవరం మాటేంటి.?

వెడల్పు, 8 అడుగుల లోతు మేర కాఫర్ డ్యామ్ కొట్టుకుపోతే, యుద్ధప్రాతిపదికన గుట్టుచప్పుడు కాకుండా మరమ్మతులు చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో, తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా మేడిగడ్డ వద్ద కనీస మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మూర?త్వమే కారణమని విమర్శించారు. కాళేశ్వరంకు ఒక నీతి, పోలవరంకు మరో నీతా? అని మండిపడ్డారు. గతంలో 2020లో పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా, తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఇది కేవలం ప్రాజెక్టుల సమస్య కాదని, తెలంగాణ రైతాంగానికి జీవనాధారమైన కాళేశ్వరంపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని ఆయన ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్

గారూ? 20 లక్షల ఉద్యోగాలు అన్నారు, ఒక్కరికైనా ఇచ్చారా? నెలకు రూ.3 వేల భృతి ఏ ఒక్క నిరుద్యోగికైనా అందిందా? 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళకైనా నెలకు రూ.15 వందలు అకౌంట్ లో పడ్డాయా? అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారు. 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండా పంగనామాలు పెట్టారు.తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు పథకంలో కోత పెట్టారు. రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలకు సరిపెట్టారు. మూడు సిలిండర్లు ఎంత మందికి అందుతున్నాయో అర్థంకాని పరిస్థితి! 14 నెలల తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసి, సూపర్ సిక్స్ హామీలను ఉద్ధరించామని చెప్పుకోవడం నిజంగా సిగ్గుచేటు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనడం హాస్యాస్పదం. చంద్రబాబు గారు రాష్ట్ర ప్రజలకు చేసింది ఘరానా మోసం. రాష్ట్రంలో సంక్షేమం సన్నగిల్లింది. అభివృద్ధి అటకెక్కింది. సుపరిపాలన కొండెక్కింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో హామీలు ఘనం అమలు మాత్రం అరచేతిలో వైకుంఠం" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.

### ఉత్తమ సేవా అవార్డు అందుకున్న అగ్రహారం ఆలయ ఈఓ శ్రీనివాస్

**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలం, అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయం కార్యనిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్ శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్,ఆలయ అర్చకులు,సిబ్బంది హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తా

వచ్చిన తాను నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే పనిచేస్తానని సీఎం అన్నారు. శత్రుత్వం, ద్వేషాలకు తాను ప్రాధాన్యత ఇవ్వనని స్పష్టం చేశారు. కర్మ సిద్ధాంతాన్ని తాను బలంగా విశ్వసిస్తానని పేర్కొన్నారు. ఏ మంత్రి పదవి లేకుండానే, ఏ హోదాలోనూ పనిచేయకుండా నేరుగా ముఖ్యమంత్రి పదవిలోకి రావడం దైవ సంకల్పంగా భావిస్తున్నట్లు వివరించారు. ఈ అధికారం ప్రజల కోసమేనని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా అభివృద్ధి అంటే కేవలం అద్దాల మేడలు, రంగుల గోడలు మాత్రమే కాదని, పేదవాడి ఆత్మగౌరవం నిలబడటమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ఈ లక్ష్యంతోనే తొలి విడతగా నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, రాష్ట్రంలోని 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. పదేళ్లుగా రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇప్పుడు వాటిని మంజూరు చేస్తున్నామని చెప్పారు.

### ఉద్యమ స్ఫూర్తి, భవిష్యత్ ప్రణాళికలు..

తాను ప్రజల్లో ఒకడినని, ప్రజలకు సేవ చేయడమే తన బాధ్యతని సీఎం అన్నారు. గూడ అంజయ్య, దాశరథి కృష్ణమాచార్య, కాళోజీ నారాయణ రావు, అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న వంటి ఎందరో గొప్ప కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారని గుర్తు చేసుకున్నారు. నిజమైన ఉద్యమకారులు తమ గురించి తాము గొప్పగా చెప్పుకోరని, వారు ఏమీ ఆశించకుండానే ప్రజల కోసం పనిచేశారని ప్రశంసించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, కవులు, సాహితీ ప్రముఖులు హాజరయ్యారు.

# ఘనంగా శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు



**తార్నాక(ప్రశ్న న్యూస్)** శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకల నారాయణ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, యశోద వేషధారణలో వచ్చి వారి నృత్య ప్రదర్శనల ద్వారామరియు శ్రీ కృష్ణుడు ఉట్టి పగుల కొట్టే విధానం అందరినీఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల జిఏం గోపాల్ రెడ్డిగారు, ఎజీఎం బాల పరమేశ్వరావు లు పాల్గొని విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారికి సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలు పండుగలు, వాటి విశిష్టత గురించి తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పర్వీన్, ఈ చాంప్స్, కో–ఆర్డినేటర్ లక్ష్మీ భవాని,ఈ –కిడ్జ్. కో–ఆర్డినేటర్. నూర్, ఈ చాంప్స్, వి పి సరిత, ఈ–కిడ్జ్ వీపీ షాహీన్, ఏఓ మహేందర్, పిఈటీ నరేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా సంక్షేమ పథకాలు

**– ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**– బొల్లారంలో ఎరువుల దుకాణాల ప్రారంభం**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** ఇందిరా మహిళా శక్తి పథకం కింద వేములవాడ రూరల్ మండలం,బొల్లారం గ్రామంలో శనివారం మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు,విత్తనాల దుకాణాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ దుకాణాల ద్వారా కొనుగోళ్లు చేసి మహిళలకు తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మండల వ్యవసాయ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సత్రాన్ని సందర్శించిన

# మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా

**- సత్రం నూతన భవన అభివృద్ధి కి హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే**

**- గుప్తాను ఘనంగా సన్మానించిన సత్రం నిర్వాహకులు : తాటికొండ వాణి - పవన్ కుమార్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీగాల గణేష్ గుప్తా శనివారం వేములవాడకు విచ్చేసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కి అత్యంత ప్రీతి పాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు స్వామి వారి కండువాతో వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి లడ్డూ ప్రసాదాలు అందజేశారు.అనంతరం గణేష్ గుప్తా ఆర్య వైశ్య సత్రానికి చేరుకొని ఆతిథ్యం స్వీకరించారు. నూతన సత్ర భవన నిర్మాణ పనుల గురించి వివరాలు తెలుసుకొని, నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వాణి – పవన్ కుమార్ దంపతులు గణేష్ గుప్తాను శాలువాతో ఘనంగా సత్కరించి,స్వామివారి చిత్రపటాన్ని అందజేసి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆయన వెంట వచ్చిన వైశ్య సంఘ నాయకులను కూడా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు కట్కూరు శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, వాసవి కపుల్స్ క్లబ్ వైస్ గవర్నర్ నరాల శ్రీనివాస్, జిల్లా ఆఫీసర్ వందల కిరణ్‌కుమార్,పట్టణ అవోపా అధ్యక్షులు వంగల మహేష్,వాసవీ కపుల్స్ క్లబ్ అధ్యక్షులు బచ్చు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దసరా మహోత్సవాల ఏర్పాట్లకై సమీక్షా సమావేశం

- సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2 వరకు దసరా మహోత్సవాలు
- ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు వాహనసేవలుఅమ్మవారికి నవదుర్గా అలంకరణలు
- విజయదశమిరోజున శమీపూజ, ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు



**శ్రీశైలం** సెప్టెంబరు 22వ తేదీ నుంచి అక్టోబరు 2 తేదీ వరకు దసరా మహోత్సవాలు జరుగనున్నాయి. ఈ మహోత్సవ నిర్వహణకు సంబంధించి చేయాల్సిన ఆయా ఏర్పాట్లను గురించి చర్చించేందుకు శనివారం రోజు 16.08.2025 కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, అధ్యాపక, వేదపండితులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సమావేశములో ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిపించాల్సిన ఆయా కైంకర్యాలు, శ్రీస్వామిఅమ్మవార్లకు వాహనసేవలు, శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి నవదుర్గ అలంకరణలు, నిజరూపాలంకరణ, రాజరాజేశ్వరి అలంకరణ, విజయదశమిరోజున శమీపూజ, తెప్పోత్సవం, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, దర్శనం ఏర్పాట్లు, భక్తులకు అన్నప్రసాదవితరణ, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు మొదలైన అంశాలను కూలంకుషంగా చర్చించబడ్డాయి. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టడంలో అన్ని విభాగాలు కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఉత్సవరోజులలో శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరిపించాలని వైదిక సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వైదిక కార్యక్రమాల నిర్వహణలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని కూడా ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించాలని పరిపాలనా విభాగాన్ని ఆదేశించారు. భక్తులు ఆయా ఉత్సవ విశేషాలను వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా తగిన విధంగా విద్యుద్దీపాలంకరణ చేయాలని ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు. అలాగే సంప్రదాయపద్ధతిలో ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. రద్దీరోజులలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మరియు వాహనాల పార్కింగు సంబంధించి తగు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని భద్రతావిభాగాన్ని ఆదేశించారు. ఈ విషయములో స్థానిక పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలను పొందాలని కూడా సూచించారు. ఉత్సవాలలో భక్తులు రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందని చెబుతూ, పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజా శౌచాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా కార్యనిర్వహణాధికారి వారు ఆదేశించడం జరిగింది. భక్తులరద్దీకనుగుణంగా మధ్యాహ్నవేళలో అన్నప్రసాదాల వితరణకు (అన్నదానానికి), రాత్రివేళలో అల్పాహారానికి తగు ఏర్పాట్లు చేయాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా క్యూకాంప్లెక్స్లో దర్శనాలకు వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాలను అందజేస్తుండాలని అన్నప్రసాదవితరణ మరియు క్యూకాంప్లెక్స్ విభాగాలను ఆదేశించారు. ఉత్సవాలలో ఆయా ఉత్సవాల విశేషాలు భక్తులకు తెలిసేవిధంగా ఆయా ప్రదేశాలలో తగినన్ని సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ మరియు శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రసార మాధ్యమాలలో తగు ప్రచారాన్ని కూడా కల్పించాలన్నారు. ఉత్సవాల విశేషాలను భక్తులకు తెలిసేవిధంగా ముందుగానే తగు ప్రచారం కల్పించాలన్నారు. సామాజిక మాధ్యమాలలో కూడా ఉత్సవాల ˇంబంధి విశేషాలను భక్తులకు తెలియజేస్తుండాలని ప్రచారవిభాగాన్ని ఆదేశించారు. ఉత్సవాల సమయంలో నిత్యకళావేదికపై ప్రవచనాలు, హరికథ, వాయిద్యసంగీతం, సంప్రదాయ నృత్యం, మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల అధికారిని ఆదేశించారు. అదేవిధంగా శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో నాదస్వరంతోపాటు కోలాటం, చెక్కభజన, నందికోలుసేవ, డోలువాయిద్యాలు మొదలైన జానపద కళారూపాల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేయాలని కూడా ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు.

# మండల కేంద్రంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**తుగ్గలి:** మండల కేంద్రమైన తుగ్గలిలోని రామాలయం వీధి నందు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా మొదటి రోజైన శనివారం రోజున ఉదయాన్నే పూజా మండపంలో శ్రీకృష్ణుని ప్రతిమలకు పూలతో చక్కగా అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలను నిర్వహించార

ు. అనంతరం భగవద్గీతను పఠనం చేస్తూ విలువైన సందేశాలను వారు భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆదివారం రోజున మధ్యాహ్నం రెండు గంటల నుండి శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ శ్రీకృష్ణుని ప్రతిమను ఊరేగింపును నిర్వహిస్తున్నట్లు ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలియజేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందాలని ప్రబోధా సేవా సమితి సభ్యులు తెలియజేశారు. మండల పరిధిలోని జొన్నగిరి తదితర గ్రామాలలో ప్రబోధ సేవా సమితి సభ్యులు ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్న ఎంవీఐ వంశీధర్ కృషి

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న జిల్లా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ : వంశీధర్

**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్‌కు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా "ఉత్తమ సేవా అవార్డు" లభించింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా,జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే కలిసి వంశీధర్‌కు అవార్డును అందజేశారు. జిల్లా రవాణా శాఖలో తన కృషి,క్రమశిక్షణ, ప్రజలకు అందిస్తున్న పారదర్శక సేవల వల్ల వంశీధర్ ఈ గౌరవానికి అర్హుడైనట్లు అధికారులు వెల్లడించారు. రవాణా భద్రత,చట్టాల అమలు,ప్రజా అవగాహన కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా సహచరులు,పలువురు ప్రజాప్రతినిధులు,స్థానికులు వంశీధర్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




# బూరుగుపల్లిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## - ప్రజలను ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండల వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణాష్టమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల వారీగా నిర్వహించిన వేడుకల్లో భాగంగా బూరుగుపల్లి గ్రామంలో భక్తి శ్రద్ధలతో ప్రజలు పాల్గొన్నారు. చిన్నారులు గజ్జెల సాయి శరణ్య, గజ్జెల సాయి సృజన్ శ్రీకృష్ణ,గోపికా వేషధారణలతో పాల్గొని అందరి మనసులు దోచుకున్నారు. జానపద గీతాలు,నృత్యాలు,పల్లె జాతర వాతావరణంలో వేడుకలు మరింత రసవత్తరంగా సాగాయి. స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు,భజనలు నిర్వహించగా భక్తులు విస్తృతంగా హాజరై శ్రీకృష్ణుని ఆశీర్వాదం పొందారు.



# శాస్త్రోక్తంగా గోపూజ



**శ్రీశైలం** కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం శనివారం రోజు ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీగోకులంలో గోపూజను నిర్వహించింది. ప్రతినిత్యం ఆలయంలో ప్రాతకాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించబడుతున్నప్పటికీ, కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రోజు నిత్యసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది. శాస్త్రోక్తంగా జరుపబడిన ఈ గోపూజలో ముందుగా ఆలయప్రాంగణంలోని గోకులములో గోవులకు, గోవత్సాలకు (ఆవుదూడలకు) పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ విశేష కార్యక్రమములో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పములో సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, పాడిపంటలతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, అందరికి శ్రేయస్సు కలగాలని చెప్పబడింది. ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఉపచారాలతో అనంతరం శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తరమంత్రంతోనూ, గోవులకు షోడశ పూజాదికాలు జరిపించబడ్డాయి. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి. తరువాత దేవస్థాన గో సంరక్షణశాలలో కూడా శ్రీకృష్ణుని పూజ, గో పూజ జరిపించబడ్డాయి. మన వేదసంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా జగన్మాత లలితాపరమేశ్వరి గోవురూపంలో భూమిపై సంచరిస్తుందని. చెప్పబడుతోంది. కాగా తాను చేసిన ప్రతిపనిలోనూ వైశిష్ట్యాన్ని బోధించిన శ్రీ కృష్ణపరమాత్మ ఆవుల మంద అధికంగా ఉన్న కారణంగా గోకులంగా పేరొందిన వ్రేపల్లెలో పెరిగి గోవులను కాసి, గోపాలునిగా పేరుగాంచి, గోవుయొక్క అనంత మహిమను లోకానికి తెలియజేశాడు. ఈ కారణంగానే గోకులాష్టమి రోజున గోవును పూజించడం సంప్రదాయం అయింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావుదంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం



శ్రీశైలం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి హైదరాబాదుకు చెందిన వెంకట కామేశ్వరరావు రూ. 1,01,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు యం. రవికుమార్‌కు అందజేయడం జరిగింది. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇప్పిస్తా

## - ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి** పెద్దపల్లి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులుగా పనిచేస్తున్నా వర్కింగ్ జర్నలిస్టులందరికి విడుతల వారీగా ఇండ్ల స్థలాలను అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు హామీ ఇచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రం, మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులంతా కలిసి జేఏసీగా ఏర్పడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వర్కింగ్ జర్నలిస్టుల జాబితాతో పాటుగా పెద్దపల్లి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన సర్వేనెంబర్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పై సానూకూలంగా స్పందించారు. జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు పలు మార్లు వినతిపత్రాలు అందజేసినా పట్టాల పంపిణీకి మాత్రం నోచుకోలేదన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం, తాను జర్నలిస్టుల పట్ల సానుకూలంగా ఉన్నామన్నారు. పెద్దపల్లి ప్రాంత జర్నలిస్టులకు తప్పకుండా ఇండ్ల స్థలాలను ఇప్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో బొద్దుల గంగయ్యకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే వారం రోజుల్లో పట్టణంలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నాయో సర్వే నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించారు.

అలాగే పట్టణంలో భూమి ఉండి ఇండ్లు నిర్మించుకోవాలనుకునే జర్నలిస్టులకు సైతం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించటంతో పాటు, ఇంటి నిర్మాణం కోసం తన వంతు సహాయం చేస్తానని హామి ఇచ్చారు. జర్నలిస్టులం దరూ ఐక్యంగా కలిసి జర్నలిస్టుల సంక్షేమం కోసం కలిసిరావటం సంతోషకరమైన విషయన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిలాగా పనిచేస్తున్నారని, అటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టుల జేఏసీ సభ్యులు కొట్టె సదానందం, బొల్లబత్తుల రాజేందర్, గుడ్ల శ్రీనివాస్, అంకరి ప్రకాశ్, కీర్తి రమేష్, కాల్వ రమేష్, తిర్రి తిరుపతిగౌడ్, పంది కుమార్, కొల్లూరి గోపాల్, బానాల రాజమల్లు, బెజ్జంకి నరేష్, ఎర్రోజు వేణుగోపాల్, శిలారపు కిషన్, కేతిరెడ్డి పవన్, జంజిరాల లక్ష్మణ్, తిర్రి శంకర్, కత్తెర్ల తిరుపతి, బిర్రు రంజిత్, మర్రి సతీష్‌రెడ్డి, తూర్పాటి శ్రీనివాస్, తిర్రి సుధాకార్, కత్తెర్ల చందర్, మధు, సాబీర్ పాషా, దుర్గం లక్ష్మణ్, వీరమల్ల విద్యాసాగర్ నాగిశెట్టి శ్రీనివాస్, రాంబాబు, కొయ్యడా తిరుపతి, వెంటకేష్, అంజి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**



**విజయనగరం** జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్స్ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని, పట్టుబడిన మైనర్లుకు, మందుబాబులకు కౌన్సిలింగు నిర్వహిం చాలని అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సంబంధిత పోలీసు అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్స్ దాడులు కూడా నిర్వహిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న మందుబాబులపై కేసులు నమోదు చేస్తున్నారు. వాహన తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలానాలను విధిస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మద్యం సేవించి, వాహనాలు నడిపిన వాహనదారులపై కేసులు నమోదు చేయడం రహదారి భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై ఈ-చలానాలను విధిస్తున్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 13,260 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్రజాశాంతికి భంగం కలిగిం చవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోంది

**- కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలి**



**హైదరాబాద్** ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు.

## ఈ కామర్స్ అక్రమాలపై కన్ను

**హైదరాబాద్** హాల్ మార్క్ మోసాలు, సర్టిఫైడ్ కానీ అసురక్షిత ఉత్పత్తులపై బీఐఎస్ అధికారులు మెరుపు దాడులు చేపట్టడంతో అక్రమార్కులు హడలిపోతున్నారు. ప్రముఖ ఈ కామర్స్ లాంటి ఫ్లికార్ట్ , అమెజాన్, మీషోలో జరుగుతున్న చీటింగ్‌లపై అధికారులు మెరుపు దాడులు చేస్తున్నారు. ఈ దాడులలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. విజయవాడ బంగారం షాపులలో తనిఖీలు సందర్భంగా పలు మోసాలను గుర్తించారు అధికారులు. ప్రభుత్వం నుంచి బులియన్ అండ్ హోల్ సేల్ పేరుతో అనుమతి తీసుకొని మార్కెట్లో గోల్డ్ అండ్ డైమండ్ పేరుతో వ్యాపారాలను నిర్వహిస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో బట్టబయలైంది. కొన్ని షాపులలో బంగారు ఆభరణాలపై డమ్మీ నెంబర్లు, ఇతర ఐడి నెంబర్లతో ఉన్న హాల్ మార్క్‌ను గుర్తించారు.నాణ్యత గల బంగారు ఆభరణాలకు కేంద్ర ప్రభుత్వం హెచ్‌యూ ఐడీ నెంబర్ జారీ చేసి షాపు పేరుతో హాల్ మార్క్ ఇస్తుంది. వీటిని జువెలరీ షాపుల యజమానులు తాము విక్రయించే ఆభరణాలపై ముద్రించాల్సి ఉంటుంది. కానీ కొన్ని షాపులలో ఎటువంటి హాల్ మార్క్ లేకుండా ఉన్న ఆభరణాలను గుర్తించారు అధికారులు. దాంతో వాటిని సీజ్ చేశారు. నరసన్నపేటలోని మారుతి నగర్ జంక్షన్ వద్ద బీఎస్ఆర్ గోల్డ్ అండ్ డైమండ్ జువెలరీ షాప్‌లో బిఐఎస్ సంస్థ ఇటీవల తనిఖీలు నిర్వహించింది. షాపులలో హాల్ మార్క్ లేకుండా 1072, 450 గ్రాముల బంగారు ఆభరణాలు విక్రయించడానికి సిద్ధంగా ఉంచినట్లు అధికారులు కేసు నమోదు చేశారు..మరోవైపు ఈ కామర్స్ అక్రమాలపై డేగ కన్నువేశారు బీఐఎస్ అధికారులు. ఫ్లిప్‌కార్ట్ , ఈ కార్ట్, మీ షోలో చోటు చేసుకున్న అక్రమాలపై దృష్టి సారించారు. ఇటీవలే కృష్ణా జిల్లా గన్నవరం మండలం ముస్తాబాదులోని షోరూమ్ లపై ఆకస్మిక దాడులు నిర్వహించి ఎలక్ట్రానిక్స్, ఎల్ఈడీ బల్బులు, బొమ్మలు, టేబుల్ ఫ్యాన్లతో సహా పెద్ద మొత్తంలో వస్తువులను బీఎస్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వస్తువులకు బీఐఎస్ సర్టిఫికేషన్ గుర్తు లేకపోవడంతో బీఐఎస్ చట్టం, 2016 యొక్క సెక్షన్ 17ని ఉల్లంఘించినట్లు సంబంధిత వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేశారు?ప్రతి వస్తువులో నాణ్యతపై ప్రజలు ప్రత్యేక దృష్టిసారిస్తున్న క్రమంలో బీఐఎస్ సర్టిఫికేషన్‌కు ప్రాధాన్యత పెరిగింది. బీఐఎస్ సర్టిఫికెట్ ఉన్నట్లైతే ఉత్పత్తి నాణ్యతగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో ఉన్న ఎమ్ఎస్ఎమ్ఈలు గ్లోబల్ గా ఎదగాలంటే బీఐఎస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది. భారత ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) సర్టిఫికెట్ ఉన్న ఉత్పత్తుల మార్కెటింగ్ ఈజీ అవుతోంది. ఇండియాలో స్టాండర్డ్స్ చేయాలంటే అది బీఐఎస్ మాత్రమే చేయాలి. ప్రోడక్ట్ తయారీ, నిల్వ, అమ్మకాలు చేయాలన్నా బీఐఎస్ సర్టిఫికేషన్ ఉండాలి. ఈ క్రమంలో ఇండియాలో 816 వస్తువులకు బీఐఎస్ సర్టిఫికేషన్ పొందేలా కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది.ఇతర దేశాలకు చెందిన వస్తువులు ఇండియాలో అమ్మాలన్నా ఈ సర్టిఫికేషన్ అవసరం ఉంటుంది. ఈక్రమంలో బీఐఎస్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఆన్‌లైన్ నాణ్యత నియంత్రణలో ఆ వస్తువు వివరాలు రెండుసార్లు కంటే ఎక్కువ కనిపించకపోతే.. ఎవరైనా బీఐఎస్ మార్క్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు అని విజయవాడ బీఐఎస్ డైరెక్టర్ ప్రేమ్ సంజని తెలిపారు.

## ధర్మవరంలో ఉగ్రకదలికలు

**అనంతపురం :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఉగ్రవాదుల కదలికలు కలకలం సృష్టించాయి. కోట కాలనీకి చెందిన నూర్ అనే అనుమానిత వ్యక్తిని ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. ధర్మవరంలోని ఓ హోటల్‌లో వంటమనిషిగా పనిచేస్తున్న నూర్, ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నాడని ఎన్ఐఏ అధికారులు అనుమానిస్తున్నారు. నూర్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు 16 సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సిమ్‌కార్డుల ద్వారా అతను ఎవరితో సంప్రదింపులు జరిపాడు అనే దానిపై ఎన్ఐఏ అధికారులు ఆరా తీస్తున్నారు. రెండు రోజుల క్రితం నూర్‌ను అదుపులోకి తీసుకుని రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు సమాచారం.ఇటీవల జరిగిన ఉగ్రవాద కార్యకలాపాలపై విచారణ జరుపుతున్న ఎన్ఐఏ అధికారులకు ధర్మవరంలో నూర్ అనే యువకుడికి టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను ఎన్ఐఏ అత్యంత గోప్యంగా నిర్వహించింది. గత కొంతకాలంగా నూర్ కదలికలపై నిఘా ఉంచిన అధికారులు, పక్కా సమాచారంతో అతడిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులో మరింత సమాచారం సేకరించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన ధర్మవరం ప్రాంతంలో భయాందోళనలకు దారితీసింది.

## పోలవరానికి పోటెత్తిన వరద

**ఏలూరు** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్టుకు గోదావరి వరద పోటెత్తుతోంది. దీంతో ప్రాజెక్టు ఎగువ కాఫర్ డ్యాం మట్టి రాళ్లు 10 అడుగుల వెడల్పున దాదాపు ఎనిమిది అడుగుల లోతుకు కుంగిపోయింది. దీన్ని గమనించిన అధికారులు తక్షణమై అప్రమత్తమయ్యారు. యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతాన్ని పటిష్టపరిచే పనులు ప్రారంభించారు. 2022లో వచ్చిన వరదలకు ఇదే తరహాలో డ్యాంకు నష్టం వాటిల్లింది.

## శాఖ ఆలయాల్లో ఘనంగా కృష్ణాష్టమి

**విశాఖపట్నం** విశాఖనగరంలో పలు దేవాలయాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గోపూజ ఉట్టికొట్టు కార్యక్రమం నిర్వహించారు.ఆలయాలకు భక్తులు భారీగా పొటెత్తారు.పలు ప్రాంతాల నుంచి తెల్లవారుజామునుంచే ఆలయాలకు క్యూకట్టడంతో సందడి వాతావరణం నెలకొంది.వేడుకల సందర్భంగా ఆలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.

## గౌతు లచ్చన్నను ఆదర్శంగా తీసుకోవాలి

**విశాఖపట్నం** భావితర పౌరులందరూ సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా విశాఖలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలంకరణ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ సర్దార్ గౌతు లచ్చన్న జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తితో ఎన్నో త్యాగాలను, ఉప్పు సత్యాగ్రహం వంటి అనేక పోరాటాలు చేసి మనకు స్వాతంత్ర్యం రావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 35 సంవత్సరముల పాటు శాసనసభ్యులుగా పనిచేసి ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం పోరాడిన యోధుడని అన్నారు. అటువంటి మహనీయుని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీమధురా నగర్ లోని 105-114 బూత్ ఇన్చార్జి లు ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు సమావేశం

**హైదరాబాద్** ఈ సమావేశంలో పాల్గొన్న అజారుద్దీన్, కార్పోరేషన్ చైర్మన్ లు అనిల్ ఈరవర్తి, జంగా రాఘవ రెడ్డి,రాయల్ నాగేశ్వర రావు,గుత్తా అమిత్ రెడ్డి, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి , బూత్ ఇన్చార్జి లు, ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్య కారణాల వల్ల వచ్చింది.జూబ్లీహిల్స్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలిగతంలో ఈ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందిఅధికారంలో ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ గెలిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందికొత్త రేషన్ కార్డులు అందిస్తున్నాం. ఎన్నిక వచ్చిందని జూబ్లీహిల్స్ కే రేషన్ కార్డులు పరిమితం కాలేదు.. రాష్ట్రం మొత్తం రేషన్ కార్డులు అందిస్తున్నాంసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.హైదరాబాద్ లో రోడ్లు, డ్రైనేజీ,శానిటేషన్ వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నాంహైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపే విధంగా అభివృద్ధి చేస్తున్నాం.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో కృష్ణా, గోదావరి జలాలు తప్ప అదనంగా ఒక చుక్క నీరు కూడా తేలేదుహైదరాబాద్ మౌలిక సదుపాయాలు కల్పించడం లో గత ప్రభుత్వం విఫలం అయింది.నడుస్తున్న బండి కి మరింత మద్దతు ఇచ్చి ..హైదరాబాద్ అభివృద్ధి మరింత జరగాలి నగరంలో ఎక్కడ చూసినా జూబ్లీహిల్స్ గెలుస్తుంది అని వినబడాలి.హైదరాబాద్ మరింత అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలి ఈ ఉప ఎన్నిక జూబ్లీహిల్స్ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవాలి. జూబ్లీహిల్స్ రూపు రేఖలు మార్చుకోవాలిఎక్కడికి వెళ్లినా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుస్తుంది అనే మాట తీసుకోవాలి.

## వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

**- రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాలి**

**- కలెక్టర్ పమేలా సత్పతి - నగరంలో పలు ప్రాం తాలు పరిశీలన**



**కరీంనగర్** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్ట రీ బిడెవలప్మెంట్ పనులకు రూ 56 కోట్లు

- శ్రీ గరుడ ట్రస్ట్, ఈబి ఆఫీస్ ప్రారంభం
- శ్రీ యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రారంభం
- హాజరైన మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**యాదగిరిగుట్ట :** తెలంగాణలో ప్రముఖమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారి శ్రీ యాదగిరి ఆధ్యాత్మిక మాస పత్రికను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఆలయ మర్యాదలతో దేవస్థానం వీరందరికీ స్వాగతం పలికింది .దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

టీటీడీ శ్రీ వాణి ట్రస్ట్ మాదిరిగా ప్రారంభించిన శ్రీ గరుడ ట్రస్టును విరాళాల రూపేనా నిర్వహిస్తారు. ఈ ట్రస్ట్ ద్వారా వచ్చే ఆదాయాన్ని శ్రీ స్వామివారి ప్రసాద వితరణకు, భక్తులకు ఉచిత వైద్య సేవలకు, అదే విధంగా సమీప పేద విద్యార్థుల ఉచిత విద్య, వైద్య సేవలకు డబ్బులు వినియోగిస్తారు. అయితే ట్రస్ట్ కు సంబంధించి టిక్కెట్ల విక్రయం పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇక ఈ బిఆఫీసు ద్వారా దేవస్థానం కార్యాలయం పేపర్ లెస్ గా మారనుంది. డిజిటల్ విధానంలో పరిపాలన కొనసాగించనున్నారు.రీబి డెవలప్మెంట్ పనులకు రూ 56 కోట్లు ఆలయ పునర్నిర్మాణం అనంతరం భక్తుల సౌకర్యాల కల్పనకు 56 కోట్ల రూపాయలను ప్రభుత్వం అనుమతించిందని దేవస్థానం తెలిపింది. ఈ డబ్బుతో రీ బిడెవలప్మెంట్ వర్క్స్ చేయమన్నారు.

## నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ మరణం పార్టీకి తీరని లోటు

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు**



**హైదరాబాద్** నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ మరణం పార్టీ కి తీరని లోటు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు పేర్కొన్నారు.. శ్రీ లా గణేషన్ అనారోగ్యంతో మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందనన్నారు.వారు భారతీయ జనతా పార్టీ లో అనేక బాధ్యతలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులుగా, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో అనేక బాధ్యతలను నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర పార్టీ ఇన్చార్జిగా వ్యవహరించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి. జాతీయ భావం తో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో సేవలందించినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు వారితో కలిసి పార్టీ అభ్యున్నతికి పనిచేశారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఉత్సాహాన్ని కల్పించేవారు. తన జీవితకాలం పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి. శ్రీ లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తన సంతాప సందేశం లో పేర్కొన్నారు.

## శ్రీరామసాగర్‌కి జలకళ..

**భారీగా వచ్చి చేరిన వరద నీరు**

**- ప్రాజక్ట్‌లోకి 89,466 వేల క్యూసెక్కుల వరదనీరు**



**మెండోరా** ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీ రామసాగర్ ప్రాజెక్టు ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ, విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 89,466 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.501 టిఎంసిలు ఉండగా శనివారం మధ్యాహ్నం వరకు 1082.30 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఎ.ఇ.ఇ.రవి తెలిపారు. ప్రధాన కాలువ కాకతీయ ద్వారా 4,625 వేల క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు.గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టిఎంసిలుగా ఉందని.. జూన్ 1 నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసిల నీరు వచ్చి చేరిందని వివరించారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీ ల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.కాగా గోదావరి నది దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.

## వాజపేయి నాయకత్వంలో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిన భారత్

**- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు**

**హైదరాబాద్** అటల్ బిహారీ వాజపేయి పుణ్యతిథి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు వాజపేయి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వాజ్ పేయి విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు , రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రా రెడ్డి , రాష్ట్ర కార్యదర్శులు డా. ఎస్. ప్రకాష్ రెడ్డి , మాధవి , సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి ఒకసారి 13 రోజులు, మరోసారి 13 నెలలు, తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది. ఆర్థికంగా కూడా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాలన ఒక నిదర్శనం.గ్రామీణ సడక్ యోజన, ప్రధానమంత్రి స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్ట్ ద్వారా జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటి అనేక మౌలిక వసతుల నిర్మాణాలు జరిగాయి.పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన సమయంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారత్‌పై ఆంక్షలు విధించాయి. అయినప్పటికీ వాజపేయి గారి నాయకత్వంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించారు.వాజపేయి గారి పాలనను భారతదేశ చరిత్రలో స్వర్ణయుగంగా పరిగణిస్తారు.బియ్యం, గోధుమల వంటి ముఖ్యమైన ధాన్యాల సరఫరా, ఎగుమతి వ్యవస్థలో మార్పులు ఆయన పాలనలోనే చోటుచేసుకున్నాయి.వాజపేయి గారి జయంతిని ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం మరియు బిజెపి “గుడ్ గవర్నెన్స్ డే”గా నిర్వహిస్తోంది.వాజపేయి గారు స్వయంసేవక్ సంఘ్ ప్రచారకుడిగా తన జీవితం ప్రారంభించి, ఆర్ఎస్ఎస్ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరి దేశ ప్రధానిగా కావడం ఆయన అసామాన్య వ్యక్తిత్వానికి నిదర్శనం.అలాంటి గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దిన ఆర్ఎస్ఎస్‌కు మనమంతా రుణపడి ఉన్నాం. వాజపేయి గారి లాంటి మహనీయులను దేశానికి అందించిన ఆర్ఎస్ఎస్, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిలాంటి నాయకులను కూడా తీర్చిదిద్దింది.రహదారుల నిర్మాణం ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించిన వాజపేయి గారు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దార్శనిక నాయకుడు.కొందరు ఆర్ఎస్ఎస్‌పై తప్పుగా మాట్లాడుతున్నారు. కానీ ఆర్ఎస్ఎస్ భారతదేశంలో పుట్టిన, భారతదేశం కోసం పుట్టిన సంస్థ. విమర్శకుల్లా చైనా, పాకిస్థాన్ ప్రయోజనాల కోసం మాట్లాడే పార్టీ కాదు.పేదలకు ఇండ్లు కల్పించాలనే సంకల్పంతో వాజపేయి గారు వాంబే అనే పథకాన్ని ప్రారంభించారు. అప్పట్లో దత్తాత్రేయ పార్లమెంట్ సభ్యులుగా ఉండగా, ఈ పథకం కింద అనేక మంది పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పటికీ వారు ఆ ఇళ్లలో నివసిస్తూ లబ్ధి పొందుతున్నారు.కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయాయి.స్వాతంత్ర్య దినోత్సవం రోజున సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. రూ.22,500 కోట్లు కేటాయించి ఇండ్లు నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు కడతామని హామీ ఇచ్చింది. కానీ 19 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఇండ్లు ఇచ్చిన దాఖలాల్లేవు. నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించే ప్రయత్నం జరుగుతోంది. దీని వలన అర్హులైన పేదలు మోసపోతున్నారన్నారు..అటల్ బిహారీ వాజపేయి గారు ఆదర్శపురుషుడు. ఆయన పాలన మనకు స్ఫూర్తి, మార్గదర్శనం. బిజెపి కార్యకర్తలు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ నాయకుడు కూడా ఆయన ఆశయబాటలో నడవడానికి కృషి చేయాలని నేను రామచంద్రా రావు కోరారు.

# "కన్నయ్యా నేనున్నాయ్యా"

# గోపికల గోలలో కిట్టయ్యా ఎంజాయ్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)" శ్రీ కృష్ణ జన్మాష్టమి"సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో పసి పిల్లలు శ్రీ కృష్ణా "అవతారంలో అలరించారు. నిన్న సిటిలో పలు కాలనీల్లో తల్లులు వారి పిల్లలను "వెన్న దొంగను చూసుకుని మురిసిపోయారు.సాక్షత్తూ ఆశ్రీ కృష్ణుడే కళ్ల ముందే రంగు రంగుల అవతారాల్లో దర్శనమిస్తున్నట్లు కాసేపు తన్మయంతో ఆనందంగా గడిపారు.మరి ముఖ్యంగా నార్త్ ఇండియన్స్ కి పోటీగా సౌత్ ఇండియన్ ప్రజలు "కిట్టయ్య వారి ఇంట్లో బుడి బుడి అడుగులు వేస్తూ అల్లరి చేస్తుంటే అమ్మ ప్రేమ ఆకాశమంతా ఆనందంతో లోలోపల ముసిముసి నవ్వులు వినిపిస్తున్నాయి తన మనస్సులో! సాధారణంగా తల్లి ప్రేమ పిచ్చిది అని అందరు అంటుంటారు.కానీ ఆ పిచ్చి తల్లి మనస్సులో సప్తసముద్రాలంత ప్రేమ దాగి ఉందన్న విషయం కేవలం ఆఅమ్మకే తెలుసు.అందుకే కాబోలు ప్రతి శ్రీ మూర్తి కన్న బిడ్డను సాక్షాత్తూ దశావతారాల్లో ఒక్కటైనా శ్రీ కృష్ణ అవతారం అంటే ప్రతి తల్లికీ నచ్చే రూపం."దాపరియుగంలో శ్రీ కృష్ణుని లీలలు"సనాతన ధర్మం తెలియజేస్తుంది.ఆ ధర్మమే మనకి (ప్రజలకి)శ్రీ రామ రక్షా! గోకులంలో శ్రీ కృష్ణుడు పదహారు వేల మంది గోపికలతో నృత్యం చేస్తుంటే, భూ లోకంలో ఉన్న "లక్ష్మి నారాయన్ ఎన్ క్లూవ్"లో "ఇద్దరు గోపికల మధ్య నలిగిపోతున్న కిట్టయ్యా" ఓ గోపిక అయితే మరో అడుగు ముందుకు వేసి కన్నయ్య ఆరగించయ్య"వెన్న దొంగ "ఈ వెన్నను తిను అంటూ ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. జంటనగరాల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఘనంగా నిర్వహించారు"ఇస్కాన్ టెంపుల్ "నిర్వాహకులు. అలాగే ఉదయం నుంచి సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ లో వేలల్లో భక్తులు తరలివచ్చి శ్రీ కృష్ణ భగవాన్ ను దర్శించుకున్నారు.

## జంపన్నవాగు వరద ఉధృతినీ పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్

- మరో రెండు , మూడు రోజులు భారి నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు గ్రామాల్లో ప్రజలకు అండగా ఉండాలి



ములుగు (ప్రశ్న న్యూస్)తాడ్వాయి మండలం , పడిగపూర్ లో లేవల్ బ్రిడ్జి నీ పరిశీలించిన అనంతరం , నార్లపూరులో లేవల్ కాజ్ వే ను మరియు జలగలంచ వరద ప్రవాహాన్ని మరియు , మేడారం జంపన్నవాగు వరద ప్రవాహన్నీ పరిశీలించిన అనంతరం జంపన్నవాగు వద్ద కొబ్బరీ కాయ కొట్టి గంగకు పసుపు, కుంకుమ సమర్పించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు , రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ , జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేమ్ లచ్చు పటేల్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్ , కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నాగమణి , గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడగు వెంకటకృష్ణ , వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల ఎల్లారెడ్డి , పెండెం శ్రీకాంత్ , మండల నాయకులు బండారి చంద్రయ్య , మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధాబోయిన రానా రమేష్ , తుమ్మల మల్లేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి

- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- ఎమ్మెల్యే సత్యంకు సహకార సంఘం నాయకుల కృతజ్ఞతలు - ఘన సన్మానం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** సింగిల్ విండో పాలకవర్గాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, సింగిల్ విండో చైర్మన్ల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, కోరెం సొసైటీ చైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి నేతృత్వంలో సింగిల్విండో చైర్మన్, సింగిల్విండో డైరెక్టర్ల బృందం శనివారం చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంను క్యాంప్ కార్యాలయంలో కలిసింది.ఈ సందర్భంగా బోయినిపల్లి సొసైటీ చైర్మన్ జోగినిపల్లి వెంకట రామారావు,ఇతర చైర్మన్లు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ"రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. సహకార రంగం బలోపేతం కావడానికి చైర్మన్లు,డైరెక్టర్లు సమిష్టిగా పనిచేయాలి.ప్రజా ప్రభుత్వం మీ వెంటే నిలబడి సహకారం అందిస్తుంది" అని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ప్యాక్స్ డైరెక్టర్లు అనుపట్ల తిరుపతిరెడ్డి, ఎర్రగడ్డం స్వామిరెడ్డి, డబ్బు రాధా వెంకటరెడ్డి,లక్ష్మారెడ్డి,కిష్టారెడ్డి, రవి,తదితరులు ఉన్నారు.

## ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసులో ఇద్దరు అరెస్టు

**హైదరాబాద్** ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసులో ఇద్దరు అరెస్టు అయ్యారు. మరో ఐదుగురు పరారీలో వున్నారని మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడించారు. నిండుతుల నుండి పది కేజీల గోల్డ్ కోటెడ్ వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ ఎస్వోటీ , క్రైమ్స్, లా అండ్ ఆర్డర్ టీం లు కలిసి 24 గంటల్లో ఛేదించారు. ఈ గ్యాంగ్ లో మొత్తం ఏడుగురు ఉన్నారు... బీహార్ కు చెందిన ముఠా. ఆరుగురు ఖజానా కు వచ్చారు.. డిప్యూటీ మేనేజర్ పై కాల్పులు జరిపారు. పూణే దగ్గర అదుపులోకి తీసుకున్నాం. ఆశిష్, దీపక్ ఇద్దరినీ అరెస్ట్ చేశాం. ఈ గ్యాంగ్ లోని ఒక్కొక్కరి మీద మూడు, నాలుగు కేసులు ఉన్నాయి. ఏ 1 గ్యాంగ్ లీడర్ పైన రెండు మర్డర్ కేసులు, డెకాయిట్ కేసులు ఉన్నాయి. జగద్గిరిగుట్ట లో ఉంటున్న ఆశిష్ ఇంటికి బీహార్ గ్యాంగ్ వచ్చి రెక్కీ నిర్వహించిందని అన్నారు.

### 12 రోజులుగా రెక్కీ చేశారు

రెండు బైక్ లా మీద ఆరుగురు వచ్చారు.. అఫెన్స్ టైం లో బైక్ ల నెంబర్ ప్లేట్లు మార్చారు.. దీపక్ అందరికి ఆ అకామిడిషన్, బైక్ లు ఏర్పాటు చేశాడు. 12 రోజులు రెక్కి చేసినప్పుడు ఖజానా లో గోల్డ్ ఎక్కువగా ఉంది. సెక్యూరిటీ లేదు, పారిపోవడానికి ఈజీగా ఉందని ఖజానాను సెలెక్ట్ చేసుకున్నారని అన్నారు. బీహార్ గ్యాంగ్ మన స్టేట్ లో చేయడం ఇదే ఫస్ట్. బెంగాల్, బీహార్ లలో 4 కోట్ల రాబరీ కూడా చేశారని అన్నారు.

## శృంగేరి శారదంబా అలయంలో ఘనంగా శ్రీమంతం వేడుకలు

**ఖమ్మం** ఖమ్మం నగరంలోని శృంగేరి శారదాంబ ఆలయంలో అమ్మవారికి శ్రీమంతం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

శారదా మాతకు శ్రావణమాసంలో ఇలా శ్రీమంతం చేయడం ద్వారా సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది అని భక్తుల నమ్మకం . శంకరమఠంలోని శృంగేరి శారదాంబ అమ్మవారు సంతానం లేని వారికి సంతానం కల్పిస్తుంది . అమ్మ ఆదేశులకోసం శ్రావణమాసం లో జరిగే ఈ కార్యక్రమానికి సంతానం లేని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాకిస్థానీ ఫహద్‌కు రిమాండ్.. జైలుకు తరలింపు

**హైదరాబాద్ :** బంజారాహిల్స్ లో పట్టుబడ్డ పాకిస్థానీ ఫహద్ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచలగూడ జైలుకు తరలించారు. భారత్ పౌరసత్వం ఎలా పొందాడని వివరాలు లంగర్ హౌస్ పోలీసులు సేకరిస్తున్నారు. ఫహద్ కుటుంబసభ్యుల వివరాలు సేకరిస్తున్నారు. పాకిస్థాన్ పంపించేందుకు హైదరాబాద్ పోలీసుల ప్రయత్నం. ఎంతమందిని ప్రేమ పెళ్లి పేరుతో మోసం చేశాడనే వివరాలు కుడా సేకరిస్తున్నారు.

## ఏసీఏ అధ్యక్షుడిగా ఎంపి చిన్ని ఏకగ్రీవ ఎన్నిక

**తాడేపల్లి** విజయవాడ క్లబ్ లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఏసీఏ నూతన కమిటీ ఎన్నిక అయింది. ఏసీఏ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శిగా ఎంపీ సానా సతీశ్ ఎన్నికయ్యారు. మరో 34 మందితో ఏసీఏ నూతన కమిటీ ఎన్నికయింది. ఏసీఏ అధ్యక్షుడిగా గెలిచిన కేశినేని శివనాథ్ కి ధృవపత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ అందజేసారు.?

ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏసీఏ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కార్యవర్గానికి ధన్యవాదాలు. తమ పై వుంచిన నమ్మకాన్ని రాబోయే మూడేళ్ల కాలంలో ఏసీఏ ద్వారా క్రికెట్ అభివృద్ధికి, స్టేడియాల్లో మౌళికవసతులు కల్పించేందుకు కృషి చేస్తాము. ఏపీలోని క్రికెట్ క్రీడాకారులు అంతర్జాతీయ మ్యాచ్ ల్లో, ఐపిఎల్ లో ఆడే విధంగా తీర్చిదిద్దుతాము. అందుకు కావాల్సిన సపోర్టింగ్ స్టాఫ్ , కోచ్ లను ఏర్పాటు చేస్తాము. వైజాగ్ స్టేడియంలో జరుగుతున్న ఏపీఎల్ సీజన్-4 చాలా విజయవంతంగా జరుగుతుంది. ×రాబోయే మూడేళ్ల కాలంలో అన్ని నిర్ణయాలు జనరల్ బాడీ లో వున్న ప్రతి సభ్యుడికి ఎటువంటి ఇబ్బంది లేని విధంగా తీసుకుంటాము...ఏసీఏ ప్రతిష్ట మరింతగా పెంచే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## మట్టి వినాయకులతో పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**-జై గణేశా భక్తి సమితి**

ప్రతి మండపంలో మట్టి వినాయకుని ప్రతిష్టించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని జై గణేష సేవా సమితి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు ఎమ్మెల్సీ దయానంద్, నూతన చైర్మన్ ఆనందరావు ఈ మేరకు పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణహితంగా జరుపుకునే పండుగలతోనే మేలు జరుగుతుందని అన్నారు.

గత పదివేల క్రితం స్థాపించిన తమ సంస్థ పర్యావరణ మట్టి గణపతి ఏర్పాటు చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా తాము ఖైరతాబాద్ మహాగణపతి నిర్వాహకులు సుదర్శన్ ఇతరులను విజ్ఞప్తి చేయగా పర్యావరణహిత గణపతిని ఏర్పాటు చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా కేవలం మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షితం అంటూ విస్తృతంగా చైతన్య పరుస్తామని అన్నారు.

## ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలోని ఇస్కాన్ దేవాలయం నందు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా భక్తులతో సందడి నెలకొంది. హిందూ సాంప్రదాయంలో శ్రీకృష్ణుడి అవతారం ఎంతో ప్రత్యేకమైనది . శ్రీమహావిష్ణువు అవతారాలలో ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం, పరమాత్ముడు బహుళ పక్షాష్టమి తిధి రోజున రోహిణి నక్షత్రం లో జన్మించారు ఆ రోజుని శ్రీ కృష్ణాష్టమి,జన్మాష్టమి, అని పిలుచుకుంటారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భక్తి శ్రద్ధలతో స్వామివారి కి పూలు పళ్ళు పంచభక్ష పరమాన్నాలు సమర్పించుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల్ని చిన్ని కృష్ణుడి వేషధారణలో అలంకరించి దేవాలయంలో కలియ తిరుగుతూ సందడి చేశారు. దేవాలయానికి వచ్చిన భక్తులు సంకీర్తనలతో కోలాటలు ఉట్టి కొట్టడాలు స్వామివారి కి అలంకరణలు నైవేద్యాలు చేసుకుంటూ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

### మాజీ ఎంపీపీ ప్రత్యేక పూజలు

ఇస్కాన్ టెంపుల్ లో మాజీ ఎంపీపీ రజిత డబిల్పూర్ మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## కన్నయ్యల సందడి





**హైదరాబాద్ (ప్రశ్నన్యూస్)** కృష్ణాష్టమి లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి ఇలా పేరు ఏదైనా జగన్నాటక సూత్రధారి అయిన శ్రీకృష్ణ భగవానుడు అవతరించిన రోజు అంటే ఓ సంబరం. ఎక్కడ చూసినా కీర్తనలు, కోలాటాలు, ఉట్టి కొట్టడాలు, అలంకరణలు, ప్రసాదాలు ఇలా చెప్పుకుంటూ పోతే శ్రీకృష్ణాష్టమ వేడుక గురించి మాటలు చాలవు. పట్టణాలు, నగరాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి రోజు చిన్న పిల్లల సందడి అంతా ఇంత కాదు. పలుచోట్ల చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణతో ఆకట్టుకుని ఆట పాటలతో సందడి చేశారు. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న వాళ్లు తమ బిడ్డలను కన్నయ్యలా అలంకరించి మురిసిపోయారు. నాగారంలో భవ్య, ప్రభాకర్ చారి కొడుకు, కూతురును అందంగా అలంకరించడంతో పాటు శ్రీ కృష్ణాష్టమి ప్రధాన్యతను వివరించారు. పిల్లలకు మన ఆచార, వ్యవహారాలను తెలియజేయండమే కాక వాటి పట్ల అనురక్తి కలిగించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్



**ములుగు (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన కొంగర సదయ్య నిన్న అనారోగ్య కారణంగా మరణించగా వారి నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్ చైర్మన్ ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నాగమణి జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు




# 'ఓజీ' భామ ఫస్ట్ లుక్

## – కన్మణిగా ప్రియాంక మోహన్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్న ఈ మూవీలో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆమె ఫస్ట్ లుక్ ను చిత్ర బృందం విడుదల చేసింది.ఓజీ సినిమాలో ప్రియాంక అరుల్ మోహన్ కన్మణిని అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ తెలిపారు. "ప్రతి తుఫానుకూ ప్రశాంతత అవసరం" అంటూ రెండు పోస్టర్లను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ఆమె హోమ్లీ లుక్ లో చాలా అందంగా కనిపిస్తున్నారు. నుదుటిన తిలకం చూస్తుంటే ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ భార్య పాత్రలో కనిపిస్తారని తెలుస్తోంది. ఇప్పటివరకూ రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ ఓ భారీ యాక్షన్ మూవీని చూడబోతున్నామని హింట్ ఇస్తే ఇప్పుడు ప్రియాంక ఫస్ట్ లుక్ మాత్రం దానికి పూర్తి భిన్నంగా ఉంది. 'ఓజీ' చిత్రంలో పవన్ కళ్యాణ్, ప్రియాంక మోహన్ హీరో హీరోయిన్లుగా నటించగా ఇమ్రాన్ హష్మి విలన్ పాత్ర పోషిస్తున్నారు.

అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్.థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దసరా సందర్భంగా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# రెండో పెళ్లికి రెడీ అంటున్న 51 ఏళ్ల హాట్ బ్యూటీ



బాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు తనదైన ముద్ర వేసిన నటి "మలైకా అరోరా". 50 ఏళ్ల వయసులోనూ తరగని అందం, అద్భుతమైన ఫిట్‌నెస్‌తో ఆమె ఇప్పటికీ యువ నటీమణులకు పోటీ ఇస్తున్నారు. మలైకా అరోరా హిందీ సినిమాల్లో ఎక్కువగా ఐటెం సాంగ్స్ ద్వారానే గుర్తింపు తెచ్చుకుంది. 1998లో వచ్చిన దిల్ సె సినిమాలో షారుక్ ఖాన్‌తో చేసిన "చయ్యా చయ్యా" పాట ఆమెకు భారీ పాపులారిటీ తెచ్చింది. తరువాత కాంటేలో "మహి వే", దబాంగ్లో "మున్నీ బద్నామ్", దబాంగ్ 2లో "పాండే జీ సీటీ" వంటి సూపర్‌హిట్ సాంగ్స్‌లో కనిపించింది. అలానే తెలుగులో కూడా పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ మూవీలో కెవ్వు కేక సాంగ్ తో ఫుల్ క్రేజ్ సంపాదించింది.కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మలైకా అరోరా నటుడు అర్బాజ్ ఖాన్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. అయితే వీరి వైవాహిక జీవితం ఎక్కువ కాలం నిలవలేదు. మనస్పర్థల కారణంగా 2017లో ఈ జంట విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత మలైకా తనకంటే 12 ఏళ్లు చిన్నవాడైన నటుడు అర్జున్ కపూర్‌తో ప్రేమలో పడ్డారు. వీరిద్దరూ పలు ఈవెంట్లకు, వెకేషన్లకు కలిసి హాజరై వార్తల్లో నిలిచారు. అయితే ఇటీవల ఈ జంట విడిపోయారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

### రెండో పెళ్లిపై క్లారిటీ..

అయితే అర్జున్ కపూర్‌తో విడిపోయారన్న వార్తల మధ్య మలైకా అరోరా రీసెంట్ గా ఒక 'మిస్టరీ మ్యాన్'తో కలిసి కనిపించి వార్తల్లో నిలిచారు. ఇటీవల ఒక రెస్టారెంట్ బయట, ఆ తర్వాత సింగర్ ఎ.పి. ధిల్లాన్ సంగీత కచేరీలో వీరు ఇద్దరూ కలిసి కనిపించారు. ఆ మిస్టరీ మ్యాన్ రాహుల్ విజయ్. కచేరీలో ఎ.పి. ధిల్లాన్ మలైకాను తన చిన్ననాటి క్రష్‌గా పేర్కొంటూ ఆమె కోసం ఒక ప్రత్యేక పాట పాడారు. అనంతరం మలైకా తన ప్రియుడు రాహుల్ విజయ్‌తో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఆ ఫోటో వైరల్ అయింది. ఇదిలా ఉండగా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మలైకా అరోరా తన రెండో పెళ్లి గురించి స్పష్టత ఇచ్చారు. విడాకుల తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని, తనను స్వార్థపరురాలిగా చిత్రీకరించారని ఆమె వాపోయారు. ఆ నిర్ణయం తనను మెరుగైన వ్యక్తిగా మార్చిందని.. ఆనందంగా ఉండటానికి సహాయపడిందని తెలిపారు. తాను ఒక హార్డ్ కోర్ రొమాంటిక్‌ని అని.. ప్రేమను నమ్ముతానని చెబుతూ మంచి వ్యక్తి దొరికితే కచ్చితంగా రెండో పెళ్లి చేసుకుంటానని ఆమె ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

### నాగచైతన్యతో

# కొరటాల శివ కొత్త మూవీ

## మరి 'దేవర' సీక్వెల్ సంగతేంటి.?



దర్శకుడు కొరటాల శివ– గ్లోబల్?స్టార్? ఎన్టీఆర్? కాంబోలో తెరకెక్కిన 'దేవర' బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లు రాబట్టుకుంది. ప్రస్తుతం కొరటాల ఇప్పుడు 'దేవర' సీక్వెల్స్?తో బిజీగా ఉన్నారు. కానీ ఇది ఇంకా సెట్స్ పైకి రాలేదు. మొన్నటి వరకు ఎన్టీఆర్ 'వార్?2'తో బిజీగా గడిపారు. ఈక్రమంలో నాగచైతన్యను కొరటాల శివ కలిసినట్లుగా తెలుస్తోంది. దీంతో నాగచైతన్యతో కొరటాల శివ సినిమా చేయనున్నట్లు టాక్ వినిస్తోంది. నాగచైతన్యకు కొరటాల స్క్రిప్ట్?ను కూడా వివరించినట్లు సమాచారం. అది ఫుల్? మాస్? డ్రామాలో ఉండనుననట్లుగా తెలుస్తోంది. కాగా, నాగ చైతన్యకు ఆ కథ నచ్చిందని, సినిమా చేసేందుకు రెడీ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది?. అయితే ఈ ప్రాజెక్ట్? వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్?పైకి వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నాగచైతన్య చేతిలో 'ఎన్?సీ 24' వర్కింగ్ టైటిల్?తో సినిమా ఉంది. దీనిని విరూపాక్ష ఫేమ్ కార్తిక్ ఈ సినిమాను మైథలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన విడుదల చేసిన వీడియో గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. మరోవైపు 'దేవర' సీక్వెల్ కూడా వచ్చే ఏడాదిలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వార్తలు వచ్చాయి. వచ్చే ఏడాది ఈ రెండు సినిమాలు సెట్స్?పైకి వెళ్లబోతున్న క్రమంలో కొరటాల ఎవరితో చేస్తారనే టాలీవుడ్?లో చర్చనీయాంశంగా మారింది. 'దేవర' సీక్వెల్ సినిమాకు సంబంధించిన కథను ఇప్పటికే సిద్ధంగా ఉంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన పనులు దర్శకుడు పర్యవేక్షిస్తున్నారు. కథలో అసలు ట్విస్ట్? పార్ట్? 2లోనే ఉందని దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రతీ పాత్రోల ట్విస్ట్? ఉంటుందని చెప్పారు. కొన్ని సీక్వెన్స్? జీవితంలో మర్చిపోలేని అనుభూతిని అందిస్తాయని చెప్పారు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'డ్రాగన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. తన తదుపరి ప్రాజెక్టులకు సంబంధించి ఆయన ఇప్పటికే కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే చాలా మంది దృష్టిని ఆకర్షించిన ఈ భారీ బడ్జెట్ సినిమా 2026 జూన్?లో విడుదల కానుంది. 'డ్రాగన్' సినిమా పూర్తి చేసిన తర్వాత దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్?తో కలిసి పని చేయబోతున్నట్లు సమాచారం.



# వాసి వాడి తస్సాదియ్యా

## హాట్ కాదు ఇది యమహాట్ గురు

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన నటి సురేఖ వాణి, తన కూతురు సుప్రీతతో కలిసి చేసే హంగామా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న సురేఖ వాణి, సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా, తన కూతురు సుప్రీతతో కలిసి దిగే ఫోటోలు, వీడియోలు నిత్యం చర్చనీయాంశమవుతుంటాయి. సురేఖ వాణి తన అందాన్ని మెయింటైన్ చేస్తూ కూతురుతో పోటీ పడుతుంటే, సుప్రీత కూడా తన గ్లామర్ డోస్‌తో సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్‌ను సొంతం చేసుకుంది. సుప్రీత తన కెరీర్‌ను సెట్ చేసుకునేందుకు సురేఖ వాణి గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. బిగ్ బాస్ రన్నర్ అమర్ దీప్‌తో కలిసి ఒక ప్రేమ, రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో సుప్రీత హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉండగా సుప్రీత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది.సినిమా విశేషాలతో పాటు, వ్యక్తిగత విషయాలను కూడా తన సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటుంది. హాట్ హాట్ అందాల ఫొటోలను పోస్ట్ చేస్తూ అభిమానులకు కిక్కు ఇస్తుంటుంది. ముఖ్యంగా, ఉప్పొంగే ఎద అందాలను కెమెరా ముందు ప్రదర్శిస్తూ కుర్ర కారు మతి పోగొడుతుంటుంది. ఇన్నర్ వేర్ కనిపించేలా దిగిన ఈ ఫొటోలు, నడుము, నాభి అందాలను హైలెట్ చేస్తూ యూత్‌కు నిద్ర లేకుండా చేస్తుంటుంది. తనని తాను ప్రమోట్ చేసుకోవడంలో సుప్రీత తర్వాతే ఎవరైనా.సుప్రీత తాజాగా తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలను షేర్ చేసింది. థైస్ అందాలతో అభిమానులకు మత్తెక్కించింది ఈ బ్యూటీ. తన లేలేత ప్రాయాలను కెమెరా ముందు పెట్టేసి కుర్రకారులో హీటు పెంచింది. సుప్రీత షేర్ చేసిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

# రివ్యూస్ బాగా లేకుంటే సినిమా చూడొద్దు

## పరదా మూవీపై అనుపమ పరమేశ్వరన్ బోల్డ్ కామెంట్స్


మలయాళ నటి, ప్రేమమ్ ఫేం అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న తెలుగు ప్రాజెక్ట్ 'పరదా' సినిమా బండి ఫేం ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పరదా ఆగస్టు 22న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది అనుపమ టీం. కాగా అనుపమ పరమేశ్వరన్ బోల్డ్ కామెంట్స్‌తో సినిమాపై క్యూరియాసిటీని పెంచేస్తుంది.



## మోడ్రన్ బ్లాక్ డ్రెస్‌లో

# అందాల దిశా పటానీ

## – బోల్డ్ లుక్స్ చూపు తిప్పనివ్వడం లేదుగా



బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ బ్లాక్ మోడ్రన్ డ్రెస్‌లో మెరిశారు. అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చారు. బోల్డ్ లుక్స్‌తో మెస్మరైజ్ చేసేలా ఉన్న ఫోటోస్ వైరల్ అవుతుండగా... నెటిజన్లు వీటికి అమేజింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. రీసెంట్‌గా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ మోడ్రన్ డ్రెస్సెస్ క్యూట్ లుక్స్‌తో యూత్ మనసు దోచేస్తున్నారు. బాలీవుడ్ గ్లామర్ క్వీన్‌గా పాపులారిటీ సంపాదించుకున్న దిశా పటానీ తెలుగు 'లోఫర్' మూవీలో నటించారు.రీసెంట్‌గా కంగువ మూవీతో పాటు ప్రభాస్ కల్కి 2898%ూణ% మూవీలోనూ నటించారు.

# ఆడవాళ్లనే తప్పుగా చూస్తారు..

## పెళ్లైన వారితో రిలేషన్‌పై కంగనా కామెంట్స్



పెండ్లి అయిన మగాళ్లనే తాను ఎప్పుడు టార్గెట్ చేస్తానని వస్తున్న విమర్శలపై తాజాగా స్పందించింది బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్. ఏదైనా సాధించాలనే పట్టుదల ఉండి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలనే మహిళల మీదనే ఇలాంటి కామెంట్లు వస్తాయని తెలిపింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న కంగనా తన పర్సనల్ లైఫ్‌తో పాటు ఇప్పుడున్న డేటింగ్ పోకడల గురించి తన అభిప్రాయాలను వెల్లడించింది.అమ్మాయిలు వయసులో ఉండి ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఉన్నప్పుడు ఒక పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న వ్యక్తి మీతో సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నిస్తే అది మగవాడి తప్పు కాదు. మీరు పెళ్ళి అయిన వాళ్ళతో సంబంధం పెట్టుకోవడం మీ తప్పు అని జనాలు ఎప్పుడూ మహిళను తప్పుగా చూస్తారు. ఇలాంటి సందర్భాల్లో అమ్మాయి తప్పు చేసినట్లే, మగవాడి తప్పు చేశాడు అని ఎవరు అనుకోరంటూ కంగనా అభిప్రాయపడింది.అలాగే డేటింగ్ యాప్స్ వాడకం గురించి కంగనా మాట్లాడుతూ.. ఇవి సమాజంలో మురికి కాలువ లాంటివని.. ఆత్మవిశ్వాసం లేనివారు, ఎవరో ఒకరి గుర్తింపు కోసం చూసేవాళ్లు మాత్రమే ఇలాంటివి వాడుతారని కంగాన చెప్పుకోచ్చింది. పెద్దలు కుదిర్చిన వివాహం ద్వారా అయిన లేదా చదువుకున్న టైంలో అయిన అమ్మాయిలు తమ పార్ట్‌నర్‌లను వెతుక్కోవాలని కంగనా సూచించింది. అలాగే లివ్–ఇన్ రిలేషన్‌లు అమ్మాయిలకు సురక్షితం కాదని కంగనా చెప్పుకోచ్చింది. ఇలాంటి రిలేషన్‌లో అమ్మాయిలకు గర్భం వస్తే కుటుంబం నుంచి సరైన తోడు ఉండదని చెప్పుకోచ్చింది.

# బీజేపీ జైత్రయాత్రకు పునాది వేసిన మహానీయుడు అటల్ బిహారీ

- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- భాజపా పట్టణ శ్రేణుల ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని వాజ్ పేయి వర్ధంతి



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** దివంగత భారత మాజీ ప్రధాని, మహానీయ రాజకీయవేత్త అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, “బీజేపీ పార్టీని రెండు ఎంపీల స్థాయి నుంచి జాతీయ స్థాయికి తీసుకువెళ్లి నేడు 400 సీట్ల విజయ యాత్ర సాధించడానికి బాటలు వేసిన మహానీయుడు వాజ్పేయి అని,ఆయన దేశ రాజకీయాలకు,అభివృద్ధికి చేసిన కృషి మరవలేనిది” అని కొనియాడారు.

### మోడీ నేతృత్వానికి మార్గదర్శి వాజ్పేయి : ప్రతాప రామకృష్ణ

అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, “మోడీ నేతృత్వంలో భారత్ నేడు ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న స్థాయికి రావడానికి వాజ్పేయి దూరదృష్టి ఎంతో తోడ్పడింది. ఆయన నిజమైన దేశభక్తుడు,గొప్ప రాజకీయవేత్త” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రేగుల మల్లిఖార్జున్,వాసు,మల్లేశం యాదవ్,బచ్చు వంశీ,రేగుల శ్రీకాంత్,బిల్ల కృష్ణ తదితర భాజపా నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడలో రోడ్ల విస్తరణ

-జోరుగా మట్టి శిథిలాల తొలగింపు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయం ముందున్న ప్రధాన రహదారి విస్తరణ పనులు ఊపందుకున్నాయి. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.47 కోట్లు కేటాయించగా, రోడ్డు వెడల్పును 80 అడుగుల దాకా పెంచే పనులు జరుగుతున్నాయి.ఇప్పటికే 254 ఇళ్లు,దుకాణాలు తొలగించగా,మట్టి శిథిలాల టెండర్ దక్కించుకున్న హైదరాబాద్ కంపెనీ శిథిలాల తొలగింపు ప్రక్రియను ముమ్మరంగా చేపట్టింది. వారంలోపే పనులు పూర్తయ్యేలా మున్సిపల్ అధికారులు గడువు విధించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.స్థానిక ప్రజలు, భక్తులకు మరింత సౌకర్యం కల్పించే ఈ విస్తరణ పనులు వేములవాడ అభివృద్ధి దిశలో మరో ముందడుగని అధికారులు అంటున్నారు.

# రైతుల కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల యాంత్రీకరణ పథకం

- రైతులకు అందుబాటులో 186 రకాల పనిముట్లు రాయితీ ధరల్లో
- ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ
- మండల వ్యవసాయ అధికారి : కె. ప్రణీత



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రైతుల శ్రమను తగ్గించి దిగుబడులు పెంచే లక్ష్యంతో కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తున్నాయని మండల వ్యవసాయ అధికారి ప్రణీత శనివారం తెలిపారు.ఈ పథకంలో బ్యాటరీ పంపులు,తైవాన్ పంపులు,ట్రాక్టర్‌తో నడిచే డిస్క్ హారో,నాగళ్ళు, రోటవేటర్లు,విత్తన యంత్రాలు, పవర్ వీడర్,పవర్ టిల్లర్,బ్రష్ కట్టర్,గడ్డి చుట్టే యంత్రం సహా మొత్తం 186 రకాల పనిముట్లు రాయితీ ధరల్లో లభిస్తాయి.సన్న,చిన్న, మహిళా,ఎస్సీ,ఎస్టీ రైతులకు 50 శాతం రాయితీ, ఇతర రైతులకు 40 శాతం రాయితీ వర్తిస్తుందని, కనీసం ఒక ఎకరం భూమి,మట్టి పరీక్ష పత్రం ఉండటం తప్పనిసరి అర్హతగా పేర్కొన్నారు.రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, ట్రాక్టర్ పరికరాల కోసం ఆర్సీ, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కూడిన దరఖాస్తులను ఈ నెల 18 నుండి 25 లోపు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించవచ్చని సూచించారు.అభ్యర్థుల ఎంపికను మండల వ్యవసాయ అధికారి, మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్‌లతో కూడిన కమిటీ పారదర్శకంగా చేపడుతుందని ఆమె వెల్లడించారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలనిమండల వ్యవసాయ అధికారి ప్రణీత వెల్లడించారు.

# రాజన్న సేవలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి దంపతులు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా శనివారం వేములవాడ రాజన్న ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ స్థానాచార్యులు వారికి ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా భాజపా వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, “జిల్లా రాజకీయాలకు అంకితభావంతో కృషి చేస్తున్న గోపికి శ్రీరాజరాజేశ్వర స్వామి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఆయన నాయకత్వం అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామని”,వారి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.వారి వెంట భాజపా సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ, రేగుల శ్రీకాంత్,నరేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీకృష్ణ బోధనలు స్ఫూర్తిదాయకం

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు, అంజనీ నగర్‌లో చైతన్య యూత్ ఆధ్వర్యంలో, మాజీ కౌన్సిలర్ అన్నారం ఉమ-శ్రీనివాస్ నేతృత్వంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ “భగవాన్ శ్రీకృష్ణుడు గీత ద్వారా మానవాళికి చూపిన మార్గం నేటికీ స్ఫూర్తిదాయకమే. యువత ఆ బోధనలను ఆచరిస్తే జీవితంలో ఏ కష్టాన్నైనా ధైర్యంగా ఎదుర్కొనగలరు. ఇలాంటి పండుగలు ఐక్యత, సానుభూతి, సత్సంకల్పాలకు నాంది పలుకుతాయి” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఏఎంసీ డైరెక్టర్ వస్తాదు కృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు.

# వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ సేవలకు గుర్తింపు ఉత్తమ సేవా అవార్డు ప్రధానం



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్‌కు శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే చేతుల మీదుగా “ఉత్తమ సేవా అవార్డు”అందుకోవడం గర్వకారణమని,పలువురు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తన విధి నిర్వహణలో క్రమశిక్షణ,కఠిన చర్యలతో పాటు ప్రజల సమస్యలను సానుభూతితో పరిష్కరించే విధానం వీరప్రసాద్‌కు విశేష గుర్తింపునందించిందని,అనేక సవాళ్లను ఎదుర్కొంటూ నేరాలను అరికట్టడంలో, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమని స్థానిక ప్రజాప్రతినిధులు,సామాజిక నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణంలో గణేశ్ నిమజ్జనాలు,బోనాల ఉత్సవాలు,పెద్ద ఎత్తున జరిగే రాజరాజేశ్వరస్వామి జాతర వంటి వేడుకలలో ఆయన నేతృత్వంలో పోలీసు సిబ్బంది సమన్వయంతో చక్కటి భద్రతా ఏర్పాట్లు చేయడం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయన విజయవంతంగా పర్యవేక్షించారన్నారు.“పోలీసు సేవ అంటే కేవలం చట్టాన్ని అమలు చేయడం మాత్రమే కాదు, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం కూడా ముఖ్యమని నేను నమ్ముతాను. ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని” అని సి.ఐ. వీరప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, ప్రజలు,వివిధ సంఘాల నాయకులు టౌన్ సీఐ వీరప్రసాద్‌కు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# మంథని ప్రధాన చౌరస్తా పశువుల సంతను తలపిస్తుంది

- పట్టించుకోని మున్సిపాలిటీ యంత్రాంగం



**మంథని.( ప్రశ్నన్యూస్)** మంథని ప్రధాన చౌరస్తా పశువుల సంతను తలపిస్తుంది. మున్సిపాలిటీ యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజానీకం తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఇంకేదైనా పెద్ద ప్రమాదం జరిగినప్పుడు దానికి బాధ్యులు మున్సిపాలిటీ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందనే విషయం వారు మరిచినట్లు ఉన్నారని చర్చించుకుంటున్నారు. మంథని పట్టణంలోని ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో ఎప్పుడు రద్దీగా నిత్యం భారీ వాహనాలు, ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఈ ప్రధాన చౌరస్తాను చూస్తుంటే మంథని మున్సిపాలిటీ యంత్రాంగం జవాబుదారు లేనితనం, నిర్వాహన చూస్తుంటే పశువుల సంతాను తలపిస్తుంది. అసలు ఈ ఆవుల మందలు ఎవరివి.? వీటికి యజమానులు ఎవరు.? వీటి పోషణ ఎవరు చూసుకుంటున్నారు.? అనేది మున్సిపల్ యంత్రంగానికి, మంథని ప్రజానీకానికి అంతుచిక్కని సమస్యగా మారింది. ఈ మున్సిపల్ యంత్రాంగం, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

# శ్రీకృష్ణుని బోధనలు సమాజానికి మార్గదర్శకం

- మండల ప్రజలకు శ్రీకృష్ణజన్మాష్టమి శుభాకాంక్షలు
- భాజపా మండలాధ్యక్షులు : పంజాల ప్రశాంత్ గౌడ్



**గంగాధర (ప్రశ్న న్యూస్)** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గంగాధర మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.“శ్రీకృష్ణుని ఆరాధన మనసుకు శాంతిని,సమాజానికి సత్సంకల్పాలను కలిగిస్తుంది. గీతా బోధనలలోని నీతి,ధర్మ మార్గాన్ని అనుసరించాలి.ప్రజలందరూ భగవంతుని కృపా కటాక్షాలతో సుఖసంతోషాలతో,ఐక్యతతో, ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను” అని ప్రకటనలో పేర్కొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కడం మంథని ప్రజలకు గర్వకారణం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ



**మంథని( ప్రశ్న న్యూస్)** ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ %-% 2025’ జాబితాలో మన మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఏడవస్థానంలో నిల్వడం మన మంథని నియోజకవర్గ ప్రజలకు గర్వ కారణమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ అన్నారు.తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించాగా శ్రీధర్ బాబుకు చోటు దక్కడం అభినందనీయం అన్నారు.రాష్ట్ర పురోభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తు మన మంథని ఖ్యాతిని దశదిశలా చాటుతున్న మంత్రికి మనమంత అండగా నిల్వడంతోనే అది సాధ్యమయిందన్నారు. మంథని పై ప్రత్యేక దృష్టిసారించి విద్యారంగా న్ని, వైద్య రంగాన్ని, రవాణా రంగాన్ని ముందుకు తీసుకెళ్తున శ్రీధర బాబు కు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మంథని ప్రభుత్వ ధవాఖాన అభివృద్ధికి నిధులు 25 లక్షలు మంజూరీ చేసి అన్ని విభాగాల అభివృద్ధికి సహకరించినందుకు, ప్రజల ఆరోగ్యానికి బరోసా కల్పించుటకు కృషి చేస్తున్నందుకు, ఏడు కోట్ల నిధులతో గోదాముల నిర్మించుట, సోలార్ ప్లాంట్ నిర్మించుటకు ఐదు కోట్ల నిధులు శంకుస్థాపన చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో మరిన్నిఅభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని మంథని నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతారని విశ్వసిస్తూన్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జి అన్నారు.

# సహకార సంఘాల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి హర్షణీయం

- సహకార సంఘాల పదవీకాలం పొడిగింపుపై హర్షం..! ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు..!!
- సింగిల్విండో చైర్మన్ల ఫోరం జిల్లాధ్యక్షులు : తీపిరెడ్డి కిషన్ రెడ్డి



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గం పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సింగిల్విండో చైర్మన్ల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు,కోరెం సొసైటీ చైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% “సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం,సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. పదవీకాలాన్ని పొడిగించడం ద్వారా మేము ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా పూర్తి చేసుకునే అవకాశం లభించింది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గ సభ్యులు ఇచ్చిన ప్రోత్సాహం మా వంటి సహకార సంస్థల ప్రతినిధులకు విశ్వాసాన్ని కలిగిస్తోంది” అని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటుగా,రాష్ట్ర వ్యవసాయ,సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్,చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం లకు కిషన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలు



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** భారత రత్న అటల్ బిహారి వాజపేయి వర్ధంతి ని మేడ్చలో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బి జె పి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, బిజెపి ఉమ్మడి మండల నాయకులు యల్లంపేట మున్సిపల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్,వంశీ విజయ్, పార్టీ సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాగం అర్జున్,జిల్లా నాయకులు రాఘవ రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు, మైసరి రాజు, మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి లవంగ శ్రీకాంత్, మహిళా నాయకురాలు కృష్ణ ప్రియ,తోట అనిత, పుష్ప మల్లారెడ్డి, మున్సిపల్ నాయకులు బొజ్జ వంశీధర్ రెడ్డి, అవినాష్ చారి, కే.మహేష్,నర్సింగ్ రావు,జాకట బాబు రాజు పాల్గొన్నారు

## కృష్ణాష్టమి సందర్భంగా ఉప్పల్లో గోపిక..చిన్ని కృష్ణుడి వేషధారణలో.. మన్నే ఆరూష్ చంద్ర ఆర్యన్ దీరా దృశ్యం



# బోయిన్ పల్లి మార్కెట్లో భౌ భౌలు



"గల్లీ హైతో క్యా, హమారా రాజ్ ఢిల్లీ మే బీ హై.

- కుత్తే బడా చోట నహీ దెక్తా హై. కామ్ కర్నా ఆక్కోమే పానీ గిరానా
- శునకాలు మనిషి కండ లాగి,గుండె గల్లాంత్తు చేస్తుంది
- కుక్కల గొడవలో సుప్రీంకోర్టు అద్భుత తీర్పు.?






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహానగరంలో కోటి జనాభా ఉన్నట్లు సమాచారం.రాకేట్ లా దూసుకుపోతోన్న అభివృద్ధికి తోడైన మూగజీవాలు. తెలంగాణకు గుండె కాయ అయిన హైదరాబాద్ మహానగరంలో సుమారు లక్షన్నర పైగా వీధి శునకాలు ఉన్నాయంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు! వీటి బాగోగులు చూసే వారు ఉన్నరంటు అంటారు కానీ చూపు మేర కానరారు. సర్కారుకు చెందిన వెటర్నరీ ఆస్పత్రులు నగరంలో లక్షన్నర వీధి కుక్కలకు సరిపడా లేకపోవడం ఓ కారణం.ఒకవేళ ఉన్న అరకొర హాస్పిటల్స్ లో సిబ్బంది అంతంత మాత్రమే ఉంటారు.ఉదాహరణకు సిటిలో ఉన్న నియోజకవర్గాల్లో ఒకటి సికింద్రాబాద్ కంటోన్మెంట్ తీసుకుంటే ఆ పరిధిలో ఉన్న శునకాల సంఖ్య సుమారు "పది వేల"వరకు ఉంటుందని విశ్వసనీయ సమాచారం. బోర్డు పరిధిలో ఉన్న అన్న నగర్,ఇందిరమ్మ నగర్, రసూల్ పూర బాలంరాయ్ పరిసర ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో ప్రజలు నానారకాలుగా నరకయాతన అనుభవిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అయిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో కుక్కల వీరంగం అంతా ఇంతా కాదు అని పై ఫోటోలో ఉన్న శునక రాజును చూస్తే ఇట్టే అర్థమవుతుంది.గత ఐదు మాసాల్లో వివిధ కారణాల వల్ల పలువురుకి కుక్కుల దాడికి గురై ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారు.రెండ్రోజుల క్రితం బోయిన్ పల్లి మార్కెట్ కి సగటున ఓ వ్యక్తి కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చారు.కుక్క దాడి చేయడం వల్ల అతనికి తీవ్రగాయాలకు గురైనట్లు సమాచారం.ఇలా బోయిన్ పల్లి మార్కెట్ లో వందకు పైగా శునకాలు స్వైరవిహారం చేస్తున్న పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నారు మార్కెట్ అధికారులు.ఇన్నేళ్ల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ చరిత్రలో ఏ అధికారి "అనిమేల్ క్యాచ్ యూనిట్" వారికి సమాచారం ఇచ్చిన దాఖలాలు లేవు.కానీ సగటున ప్రతి రోజూ బోయిన్ పల్లి మార్కెట్ కి సుమారు ఇరవై అయిదు వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఇంత పెద్ద మార్కెట్లో కుక్కలు, మేకలు,గొర్రెలు,ఆవులు,గేదెలు రకరకాల జంతువులు మార్కెట్లో దర్శనమిస్తాయి. మరో విషయం ఏమిటంటే మార్కెట్ లో ఎన్ని దుకాణాలు ఉన్నాయో అన్ని షాపుల్లో సగం మంది వద్ద వీధి శునకాలు పెంచుకుంటున్నారు.వాటి వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి.ఇప్పటికైనా మార్కెట్ అధికారులు "వీధి కుక్కలు" పై స్పెషల్ ఫోకస్ చేస్తే బాగుంటుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయ పడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పు: ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలు అన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు పై హస్తిన ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. వీధి శునకాలు దాడుల వల్ల ఢిల్లీలో ఉన్న ఎన్సీఆర్ ప్రాంతం లో రేబిస్ మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది.మాంద్యమాల్లో వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకుని జస్టిస్ పార్ధివాలా, జస్టిస్ ఆర్ మహదేవ్లతో కూడిన ధర్మాసనం.వారంలోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి విదితమే! అలాగే మరో విషయం ఏమిటంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిలు ఎక్కడ వీధి కుక్కలు ఉండకూడదు అని స్పష్టం చేశారు.ఒకవేళ ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.దేశం ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు భవిష్యత్తులో అమలు అవుతుందో లేదో కానీ "గల్లీ నుంచి ఢిల్లీ"దాక ఇదే పరిస్థితి. పాలకులు నామ మాత్రంగా సేవలు చేస్తూ ప్రజలపై శునకాల స్వైరవిహారం చేస్తుంటే కాగితాలకే ఆదేశాలు పరిమితం అవుతున్నాయే తప్పా ఆచరణకు నోచుకోవడం లేదని నెటిజన్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## బిల్లులపై గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదు

### - సుప్రీంకోర్టుకు కేంద్రం స్పష్టీకరణ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) శాసనసభలు ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్లు ఆమోదముద్ర వేయడానికి కాలపరిమితి విధించే అధికారం న్యాయస్థానాలకు లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. ఈ విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటే, అది రాజ్యాంగపరమైన గందరగోళానికి దారితీస్తుందని తన అభిప్రాయాన్ని వెల్లడించింది. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్లు నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వవచ్చా? అనే అంశంపై సుప్రీంకోర్టు జారీచేసిన నోటీసులకు కేంద్రం ఈ మేరకు బదులిచ్చింది. బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి గడువు విధించడం ద్వారా రాష్ట్రపతి, గవర్నర్ల వంటి అత్యున్నత పదవుల గౌరవాన్ని తగ్గించినట్లు అవుతుందని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ రెండు పదవులు ప్రజాస్వామ్య పాలనలో ఉన్నత పదవులని పేర్కొంది. వారి అధికారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవడం సరైన విధానం కాదని తెలిపింది.ఒకవేళ వారి విధి నిర్వహణలో ఏవైనా లోపాలు తలెత్తితే, వాటిని న్యాయవ్యవస్థ జోక్యంతో కాకుండా రాజ్యాంగబద్ధమైన యంత్రాంగాల ద్వారానే సరిదిద్దాలని కేంద్రం సుప్రీంకోర్టుకు విన్నవించింది. ఈ రకమైన జోక్యం వల్ల కొన్ని అనవసర సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని తన అఫిడవిట్లో పేర్కొంది.

## సమస్యలకు నిలయంగా మారిన మున్సిపాలిటీలు

- ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి
- అనగంటి వెంకటేష్





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీలను గ్రామాలకు అధికారులను ఇంచార్జిలను నియమించిందే తప్పు నిధులు కేటాయించకపోవడంతో స్థానిక సమస్యలు పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరిగిందని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడంతో అధికారులను ఇంచార్జి లుగా నియమించడంతో స్థానిక సమస్యలపై పర్యవేక్షణ కొరవడిందన్నారు. ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా గ్రామాలను, మున్సిపాలిటీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని దింతో స్థానిక సమస్యలు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రైల్వే స్టేషన్ సమీపంలోని ఎఫ్‌యుబి వద్ద వర్షం కారణంగా స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెక్‌పోస్ట్ నుండి మేడ్చల్ వరకు జాతీయ రహదారి పై డ్రైనేజ్ పైప్‌లైన్ లేకపోవడంతో వర్షపు నీరు రహదారిపై చేరడంతో ప్రజా రవాణాకు పెద్ద సమస్యగా మారిందని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, మేడ్చల్ పెద్ద చెరువు మీదుగా వెళ్ళే రహదారి అత్యంత దారుణ స్థితిలో ఉందని, ప్రతిరోజూ వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిదంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పూర్తి స్థాయి సూపరిండెంట్ డాక్టర్స్, సిబ్బందిని నియమించాలని, త్వరితగతిన 50 పడకల భవనం పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఈ సమస్యలన్నింటిపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుని పరిష్కరించాలని, మున్సిపాలిటీలకు, గ్రామాలకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగరావు,నాయకులు పడాల శంకర్, ప్రశాంత్, బాలకిరణ్, నర్సింహా, వెంకటేష్, మూడ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు....

## మార్వాడీలు మనలో ఒకరు.. వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు

### - బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదన్న మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** "మార్వాడీ గో బ్యాక్" అంశంపై, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మన దేశానికి చెందినవారని, వారంతా మనలో ఒకరని, అలాంటి వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై ఆయన స్పందిస్తూ రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలుసుకుంటామని వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలిపారు. తనకు మంత్రి పదవి ఇస్తామనే హామీతోనే పార్టీలో తిరిగి చేర్చుకున్నారని, తాను పార్టీలో చేరినప్పుడు ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామనే విషయం తెలియదా అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ పైవిధంగా స్పందించారు.

## జర భద్రం.. విజృంభిస్తున్న డెంగ్యూ

- నగరంలో పెరుగుతున్న జ్వరాల కేసులు - జాగ్రత్తలు పాటించాలంటున్న డాక్టర్లు
- దోమతెరలు వాడాలని సూచన
- డెంగ్యూ వ్యాధి సోకిన వారికి బొప్పాయి ఆకు రసంతో పాటు తిప్ప సత్తు తీసుకుంటే సత్వర ఉపయోగం




హైదరాబాద్(ప్రశ్న న్యూస్) వర్షాకాలం వచ్చిందంటే చాలు మన చుట్టూ సీజనల్ వ్యాధులు మనల్ని చుట్టూ ముట్టి అనారోగ్యాన్నికి గురిచేస్తాయి. అయితే మలేరియా, టైఫాయిడ్‌తో పాటు మరికొన్ని విషజ్వరాలు కూడా వస్తాయి. ఇందులో ప్రధానంగా డెంగ్యూ ప్రమాదకరమైందని అధికారులు చెప్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ప్రారంభంలో ఈ వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకుంటే మేలని, వ్యాధి తీవ్రతరమైన తర్వాత మేలుకుంటే కష్టాలు తప్పవని, వ్యాధి బారినపడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కనీస జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడం, మున్సిపల్ అధికారులు పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించడం, నీటి నిల్వల కారణంగా పెరుగుతున్న దోమల నివారణకు ఎంటమాలజీ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో డెంగ్యూ వ్యాధి విజృంభిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు.

### డెంగ్యూ వ్యాధి వచ్చిన ప్రాంతాల్లో చర్యలేవి.?

డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలి కానీ అలా చేయడం లేదు ఏ అధికారి పూర్తిస్థాయిలో తమ విధులను అక్రమంగా నిర్వహించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కానీ డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

ప్రతీ ఇంటి సమీపంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. ఖాళీ టైర్లు, కూలర్లు, కొబ్బరి బొండాలు, కుండలు, వాటర్ బాటిళ్లు ఉంటే అందులో వర్షం నీరు చేరి లార్వా వృద్ధి చెందుతుంది. లార్వా పుట్టిన మూడు, నాలుగు రోజులకే ఏడిస్ దోమగా మారి కాటేస్తుంది. తక్షణమే నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి. ఇళ్లలో పండ్లు, కూరగాయలు కుళ్లిపోతే వాటిపై దోమలు పెరిగే అవకాశముంది. అదే సమయంలో దోమల నివారణ మందును ఉపయోగించుకోవాలి. దోమతెరలు వాడడం వల్ల చాలా ఉపయోగం ఉంటుందని అదేవిధంగా ఎలాంటి జ్వరాలు వచ్చిన డెంగ్యూ జ్వరం వచ్చిన రోగులకు ఆయుర్వేదం దుకాణాలలో లభించే తిప్పసత్తు పొడిని ఉదయం, సాయంత్రం పావు స్పూను నోట్లో వేసుకొని నీళ్లు తాగించడం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని అదే డెంగ్యూ వచ్చిన వారికి బొప్పాయి ఆకు రసం 20 లేదా 30 ఎం ఎల్ ఇస్తే డెంగ్యూ వ్యాధి త్వరగా తగ్గుతుందని బొప్పాయి ఆకు రసం తిప్పసత్తు పొడి డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు అద్భుతంగా పనిచేస్తుందని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు. అలోపతి మందులు తీసుకుంటున్నావారు గంట సమయం ఇచ్చిన తరువాత ఇవి తీసుకుంటే అద్భుతంగా పనిచేస్తాయని తెలిపారు.

## రేవంత్ రెడ్డి చదివింది చంద్రబాబు స్క్రిప్టే

### - సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి సొంత ఆలోచనలతో మాట్లాడటం లేదని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టును యథాతథంగా చదువుతున్నారని ఆయన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు తెలంగాణ ప్రయోజనాలకు గండి కొట్టేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు పూర్తిగా 'బనకచర్ల కుట్ర'కు అనుకూలంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. పొరుగు రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చేందుకే ఆయన అలా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి, చంద్రబాబు డైరెక్షన్‌లో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. గోదావరి జలాల వినియోగంపై కూడా ఆయన స్పందించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదావరి నీటిపై కొత్తగా మరో ప్రాజెక్టు నిర్మించడానికి ఏమాత్రం అవకాశం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ, కొత్త ప్రాజెక్టుల గురించి మాట్లాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588